
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
గురువారం 24.07.2025 | సంపుటి :12 సంచిక : 05 | పేజీలు :12 వెల : రూ. 4/-
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV



## రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి సంబురాలు

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన డిప్యూటీ సీఎం భట్టి
- పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం: మంత్రి పొన్నం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ మిగతా 2లో..

## బీసీలపై భాజపా నాయకత్వానిది ద్వంద్వవైఖరి

**అసెంబ్లీలో మద్దతిచ్చి ఢిల్లీలో మాటమారుస్తారా?**

ముస్లింలకు భాజపా పాలితరాష్ట్రాల్లో ఒక న్యాయం.. తెలంగాణకు ఒక న్యాయమా?

యూపీ, గుజరాత్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగిస్తున్నారు కదా!

- బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలకు కృతనిశ్చయంతో ఉన్నాం
- వెనుకబాటు ప్రాతిపదిన ప్రతిష్టాత్మకంగా రూపకల్పన
- కుల సర్వేలో వివరాలు శాసనసభలో వెల్లడించాం
- పార్లమెంటులో ఒత్తిడితెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ కుల గణన
- ఓబీసీ రిజర్వేషన్లకు వచ్చే లోక్‌సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్
- ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతపై ఆలోచిస్తున్నాం
- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి
- తెలంగాణ నేతలకు బీజేపీ అన్యాయం చేస్తోంది
- ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్



ఢిల్లీలో కులగణనపై మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి.. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కార వేణుగోపాల రావు , ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాంనాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు

**కులగణనపై కాంగ్రెస్ ఎంపీలకు నేడు పవర్ పాయింట్ ప్రజంటేషన్**

**ఢిల్లీ(జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన మిగతా 2లో..

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..

## విచారణ వాయిదా

**ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు వచ్చే నెల 13కు వాయిదా వేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ఆగస్టు 13కి వాయిదా పడింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణ చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానం మిగతా 2లో..



## సుప్రీంలో తెలంగాణ స్థానికతపై విచారణ

**పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు మిగతా 2లో..

**ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై జాత్యహంకార దాడి..!**




9లో

## ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణ వారికే ఇవ్వాలి

- బీసీవర్గాల నుండి అన్నివిధాలా అర్హుడిని ఎంపిక చేయాలి
- ఇది దేశవ్యాప్తంగా బీసీ సామాజికవర్గాలకు స్ఫూర్తిదాయకమవుతుంది
- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్, శతాధిక గ్రంథకర్త, యుగకర్త సామాజిక తత్వవేత్త బిఎస్ రాములు

భారత ఉపరాష్ట్రపతి పదవికి తెలంగాణకు చెందిన బీసీవర్గాల నుండి ఎన్నుకోవాలని బిఎస్ రాములు డిమాండ్ చేశారు

వార్త 2 లో







బుధవారం కురిసిన భారీ వర్షానికి కాలువను తలపిస్తున్న కరీంనగర్‌లోని ప్రధాన రహదారి... వీధుల్లో నడుము లోతుకు చేరిన వర్షపు నీరు

## కరీంనగర్, వరంగల్‌లో జోరు వానలు

**తెలంగాణలో అతి భారీ వర్షాల హెచ్చరిక**

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- హైదరాబాద్‌లో భారీ వర్షం..
- పొంగిన నాలాలు చెరువులను తలపిస్తున్న రోడ్లు.. ప్రయాణికుల అవస్థలు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో పలుజిల్లాలకువాతావరణ శాఖ అత్యంత భారీ వర్ష హెచ్చరిక చేసింది. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే వీలుందని పేర్కొంది.నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన చేసింది. మిగతా 2లో..



## నక్ష లేని గ్రామాలకు తుదిరూపు

- ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక రీసర్వే విజయవంతంగా పూర్తిచేశాం
- 413 గ్రామాలకు నక్షాలు లేకున్నా పట్టించుకోని బీఆర్ఎస్
- సర్వేపై అధికారులతో మంత్రిపొంగులేటి సమీక్ష

**హైదరాబాద్(జనంసాక్షి):** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని మిగతా 2లో..

భారత్ పాక్ యుద్ధం ఆపింది నేనేనని

## ట్రంప్ 25 సార్లు అన్నారు

**దీనిపై మోడీ వివరణ ఇవ్వాలి: రాహుల్**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారని దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. 'కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు. అయినా, అదే నిజం. ఇది కేవలం మిగతా 2లో..

ఆపరేషన్ సిందూర్‌పై

## 29న చర్చ

- బీఏసీ సమావేశంలో నిర్ణయం
- పార్లమెంట్‌లో ఆగని రగడ
- మూడోరోజూ ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు- దీనిపై మిగతా 12లో..



భారత్ అభివృద్ధిలో.. పాక్ ఉగ్రవాదంలో..

## పురోగమిస్తున్నాయి



**న్యూయార్క్(జనంసాక్షి):** ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ తీరుతెన్నులను భారత్ ఎండగట్టింది. భారతదేశం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పరిణమిస్తుండగా, పాకిస్తాన్ ఒకవైపు మతతత్వం, మరోవైపు ఉగ్రవాదంలో మునిగిపోయి, భారీ రుణగ్రహీతగా మారిందని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత ప్రతినిధి పర్వతనేని హరీష్ పేర్కొన్నారు.ఐక్యరాజ్యసమితిలో 'అంతర్జాతీయ శాంతి- భద్రతను ప్రోత్సహించడం' అనే అంశంపై జరిగిన ఉన్నత స్థాయి బహిరంగ చర్చలో పర్వతనేని హరీష్ మాట్లాడుతూ, భారతదేశం పరిణతి చెందిన ప్రజాస్వామ్య దేశమని, పురోగతి, శ్రేయస్సు, అభివృద్ధి నమూనాలలో ఎదుగుతున్నదని పేర్కొన్నారు. పొరుగుదేశం ఇందుకు భిన్నంగా ఉన్నదని ఆరోపించారు. భారత్ మిగతా 2లో..

## జపాన్‌తో భారీ వాణిజ్య ఒప్పందం

**డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన**

**వాషింగ్టన్(జనంసాక్షి):** జపాన్‌తో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర ప్రకటన చేశారు. టోక్యో తమతో వాణిజ్య ఒప్పందానికి అంగీకరించిందని, దీని ప్రకారం జపాన్ వస్తువులపై అమెరికా 15 శాతం సుంకం విధిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. గతంలో ఈ ఒప్పందానికి జపాన్ మిగతా 2లో..



## మృత్యుదారులు

**హైవేలపై రోడ్డు ప్రమాదాల్లో ఆర్నెల్లలో 27వేల మంది మృత్యువాత : కేంద్రమంత్రి గడ్కరీ**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** గత ఆర్నెళ్లలో దేశ వ్యాప్తంగా పలు హైవేలపై జరిగిన ప్రమాదాల్లో దాదాపు 27వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడిం చారు. ఈ ఏడాది జనవరి- జూన్ మధ్యకాలంలో ఈ మరణాలు నమోదైనట్లు పేర్కొన్నారు. రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆయన ఈ వివరాలను పేర్కొన్నారు. హైవేలపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 26,770 మంది మృతి చెందారన్నారు. గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దేశ వ్యాప్తంగా 52,609మంది ప్రాణాలు కోల్పోయినట్లు తన సమాధానంలో పేర్కొన్నారు. అలాగే, దిల్లీ- మేరఠ్ ఎక్స్‌ప్రెస్‌వే, ట్రాన్స్-హరియాణా, దిల్లీ- ముంబై ఎక్స్‌ప్రెస్‌వే వంటి అధిక ట్రాఫిక్ రద్దీ మిగతా 2లో..

## యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం సంకల్పం

**అది పరిశ్రమల రాకతోనే సాధ్యం**

**ఫిక్కీ, సిఐఐ సంస్థలతో శ్రీధర్ బాబు భేటి**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి... ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీ-ఎస్ టీ-ఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం అన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెటాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను మిగతా 2లో..

## ఆర్టీసీ బస్సుకు నిప్పు

**దుండగుల దుశ్చర్య**

**మిర్యాలగూడ మండలం తడకమళ్లలో ఘటన**



**మిర్యాలగూడ(జనంసాక్షి):** పార్కింగ్‌లో ఉన్న నైట్‌హాల్ట్ ఆర్టీసీ బస్సుకు ఆకతాయిలు నిప్పుపెట్టిన ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అర్ధరాత్రి చోటు చేసుకుంది. మిర్యాలగూడ డిపోనకు చెందిన టీఎస్ 05జెడ్ 0047 నంబర్ బస్సును రోజు మాదిరిగానే గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ మిగతా 2లో..

## టేకాఫ్ అయిన చోటే ల్యాండింగ్

**మరో ఎయిరిండియా విమానంలో సాంకేతికలోపం..**

2లో

పేపాల్‌తో విదేశాల్లోనూ భారత్

## యూపీఐ సేవలు

**దేశ సరిహద్దులు దాటిన డిజిటల్ చెల్లింపులు**

## 26/11 ఉగ్రవాది అబ్దుల్ అజీజ్ మృతి

**'ఆపరేషన్ సిందూర్'లో గాయపడి పాక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**

వార్త 2లో


జనంసాక్షి www.janamsakshi.org గురువారం 24.07.2025

# ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణ వారికే ఇవ్వాలి

**బీసీవర్గాల నుండి అన్నివిధాలా అర్హుడిని ఎంపిక చేయాలి**

**ఇది దేశవ్యాప్తంగా బీసీ సామాజికవర్గాలకు స్ఫూర్తిదాయకమవుతుంది**

**తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్, శతాధిక గ్రంథకర్త, యుగకర్త సామాజిక తత్వవేత్త బిఎస్ రాములు**



హైదరాబాద్ (జనంసాక్షి) : భారత ఉపరాష్ట్రపతి పదవికి తెలంగాణకు చెందిన వారిని ఎన్నుకోవాలని, ముఖ్యంగా బీసీ వర్గాల నుండి అర్హుల్కైన వ్యక్తిని ఎంపిక చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్, శతాధిక గ్రంథకర్త, యుగకర్త సామాజిక తత్వవేత్త బిఎస్ రాములు డిమాండ్ చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ నుండి వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారని, ఈసారి తెలంగాణకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తిని ఈ పదవికి ఎన్నుకోవాలని, దీనివల్ల దేశవ్యాప్తంగా బీసీ సామాజిక వర్గాలకు స్ఫూర్తిదాయక సందేశం అందుతుందని అభిప్రాయపడ్డారు. ఏ పార్టీ అయినా సరే బీసీల తరపున మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. దశాబ్దాల బీసీ ఉద్యమ నేపథ్యం గల ప్రస్తుత బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను ఉప రాష్ట్రపతి పదవి ఇవ్వాలని, ఇది దేశవ్యాప్తంగా బీసీలకు ఒక మంచి సందేశం అవుతుందని అన్నారు. మరో ప్రత్యామ్నాయంగా బండారు దత్తాత్రేయను వయసు పరిమితి మినహాయించి ఉప రాష్ట్రపతిని చేయొచ్చని, లేదా ఈటల రాజేందర్‌ను చేసినా సంతోషమేనని రాములు సూచించారు. అంతేగానీ ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి అవకాశం ఇవ్వడం సమంజసం కాదని, ముఖ్యంగా రాజకీయాల్లో లేని కేసీఆర్ వంటి వ్యక్తుల పేర్లను చర్చలోకి తీసుకురావడం అనవసరమని ఆయన అన్నారు. ప్రతిపక్షాలకే ఉప రాష్ట్రపతి పదవి ఇస్తామని ప్రతిపాదించాలని, అందులోనూ బీసీ వర్గాల ప్రాతినిధ్యం గురించి బలమైన అభిప్రాయాన్ని వినిపించాలని రాములు అన్నారు. చివరగా, ఆర్ కృష్ణయ్యకు ఆ పదవిని కేటాయించడం అన్నివిధాలా ఆమోదయోగ్యమని, ఇది తెలంగాణలోని బీసీలకు గర్వకారణంగా నిలుస్తుందని రాములు ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం సంకల్పం

కాపాడుతాం అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టు-బడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటు-న్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటు-న్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ-, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అభివృద్ధిలో.. పాక్ ఉగ్రవాదంలో.. పురోగమిస్తున్నాయి

ఐక్యరాజ్యసమితి లక్ష్యంలో భాగస్వామ్యం వహిస్తూ, మరింత శాంతియుత, సంపన్నమైన,ప్రపంచం కోసం సమిష్టిగా కృషి చేయడంలో చురుకుగా, నిర్మాణాత్మకంగా పాల్గొంటున్నదని అన్నారు.భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో పోటీ పడుతుండగా, అదే సమయంలో పాకిస్తాన్ అంతర్జాతీయ వేదికల నుండి రుణాలు తీసుకోవడంలో బిజీగా ఉందని హరీష్ ఎద్దేవా చేశారు. పాకిస్తాన్ అంతర్జాతీయ సమాజానికి ఆమోదయోగ్యం కాని పద్ధతులకు పాల్పడుతున్నదని ఆయన అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ దాడిని గుర్తు చేస్తూ, ఈ ఘటనలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 మంది అమాయక పౌరులను కాల్చి చంపారని హరీష్ పేర్కొన్నారు. అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించి పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను తునాతునకలు చేసిందన్నారు.

# టేకాఫ్ అయిన చోటే ల్యాండింగ్

కొచ్చి(జనంసాక్షి):గగనతలంలో ఉండగా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతికలోపం తలెత్తింది. కేరళలోని కాలికట్ నుంచి దోహాకు వెళ్లే విమానం టేకాఫ్ అయిన రెండు గంటల తర్వాత సమస్య బయటపడటంతో పైలట్లు దానిని వెనక్కి మళ్లించారు. దాంతో అది బయల్దేరిన చోటునే ల్యాండ్ కావాల్సివచ్చిందని విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. ఇటీవలకాలంలో ఎయిరిండియా విమానాలు తరచూ వార్తల్లో నిలుస్తోన్న సంగతి తెలిసిందే.188 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఉన్న ఎయిరిండియా విమానం ఉదయం తొమ్మిది గంటల సమయంలో కాలికట్ విమానాశ్రయం నుంచి బయల్దేరింది. దాని క్యాబిన్ ఏసీలో సాంకేతిక సమస్య తలెత్తిందని అధికారులు వెల్లడించారు. దాంతో 11 గంటల సమయంలో టేకాఫ్ అయినచోటే ల్యాండ్ అయింది. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.ఇదిలాఉంటే.. కొన్ని గంటల క్రితం హాంకాంగ్ నుంచి దిల్లీ విమానాశ్రయానికి వచ్చిన ఎయిరిండియా విమానం ల్యాండింగ్ అయిన కాసేపటికే పవర్ యూనిట్‌లో మంటలు చెలరేగిన సంగతి తెలిసిందే. ప్రయాణికులు విమానం దిగడం ప్రారంభించిన వెంటనే ఈ ఘటన జరిగింది.

# జపాన్‌తో భారీ వాణిజ్య ఒప్పందం

అంగీకరించకపోతే ఆగస్టు ఒకటి నుండి 25 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. జపాన్‌తో ఒప్పందంపై ట్రంప్ మాట్లాడుతూ అమెరికా, జపాన్‌లు పరస్పరం 15 శాతం ఒప్పందపు రేటుతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయన్నారు. ఈ ఒప్పందం ప్రకారం తన ఆదేశాల మేరకు జపాన్.. అమెరికాలో 550 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుందని, ఫలితంగా ఆ దేశం 90 శాతం లాభాలను పొందుతుందని డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.

# బీసీలపై భాజపా నాయకత్వానిది ద్వందవైఖరి



రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు. సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేసిన రెండు బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని సీఎం గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ముస్లింలను సాకుగా చూపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం సవాల్ విసిరారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... ఇక ముందు అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే తెలంగాణలో ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నామని తెలిపారు. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని సీఎం పేర్కొన్నారు. సర్వే వివరాలను శాసనసభ ముందుంచామని... దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారని సీఎం చెప్పారు. తెలంగాణలో 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందమని ప్రకటించారని.. తెలంగాణలో ఇదో కొత్త పరిణామమని అన్నారు. సర్వే వివరాలను స్వతంత్ర నిపుణుల సలహా కమిటీకి ఇచ్చామని, వారు దానిపై చర్చించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ నివేదికను మంత్రివర్గంలో చర్చించి శాసనసభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. సర్వే చేసినప్పటికీ వ్యక్తిగత వివరాలు వెల్లడించకూదని... అది వ్యక్తిగత డేటా ప్రైవసీ యాక్ట్‌కు విరుద్ధమని సీఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. కుల గణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన చేపట్టమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టాక తమను అనుసరిస్తూ కుల గణనకు గెజిట్ విడుదల చేసిందన్నారు.. తెలంగాణ వేసిన రోడ్ మ్యాప్‌ను దేశవ్యాప్తంగా కుల గణన సేకరణకు కేంద్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని తెలంగాణలో ప్రకటించారని, ఆయన ప్రకటించినట్లుగానే తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపట్టామని తెలిపారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్ట్‌గా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు బిల్లుల రద్దు విషయంలోనూ తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రద్దు చేయించామని... కుల గణన విషయంలో తమ మార్గంలో నడిచేలా చేశామని సీఎం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలి**

బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని ధన్‌ఖడ్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారని, సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారని సీఎం అన్నారు. బీసీ నేతగా ఉన్న సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారని, బీజేపీ బీసీలకు అన్యాయం చేసిందని సీఎం విమర్శించారు. దత్తాత్రేయ గవర్నర్ పదవీ కాలం కూడా ముగిసిపోయిందన్నారు. బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే విషయాన్ని తీవ్రంగానే పరిశీలిస్తున్నారు . ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కార వేణుగోపాల రావు ఎంపీలు మల్లు రవి, చామల, బలరాం నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేష్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మీ సంబురాలు

సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ-సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని చెప్పారు.

# పేపాల్‌తో విదేశాల్లోనూ భారత్ యూపీఐ సేవలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**యూపీఐ సేవలు మన నిత్యజీవితంలో భాగమ య్యాయి. ఈ డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు దేశ సరిహద్దులు కూడా దాటాయి. ఇక మీదట విదేశాల్లో కూడా యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చు. అంతర్జాతీయ చెల్లింపులకు వీలు కల్పించేలా గ్లోబల్ పేమెంట్ కంపెనీ పేపాల్ కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది.'పేపాల్ వరల్డ్' అనే కొత్త ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించినట్లు పేపాల్ ప్రకటించింది. ప్రపంచంలోని అతిపెద్ద చెల్లింపు వ్యవస్థలు, డిజిటల్ వాలెట్లను అనుసంధానించే లక్ష్యంతో దీనిని తీసుకువచ్చినట్లు పేర్కొంది.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

# భారత్ పాక్ యుద్ధం ఆపింది నేనేని ట్రంప్ 25 సార్లు అన్నారు

కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి.. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. '' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

మరో సారి ట్రంప్ నోట అదే మాట..

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధవిమానాలు కూలిపోయినట్టు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# ఆర్టీసీ బస్సుకు నిప్పు

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఘటన కూడలిలో పార్కింగ్ చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు బస్సు వెనుకవైపు నిప్పంటించడంతో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్, కండక్టర్.. పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారమందించడంతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో బస్సు వెనుక భాగం టైర్లతో సహా పూర్తిగా దగ్ధమైంది. నిప్పుపెట్టిన ఆకతాయిల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# మృత్యుదారులు

ఉన్న పలు జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ఏటీఎంఎస్‌ల ద్వారా హైవేలపై ట్రాఫిక్‌ను సమర్థంగా నిర్వహించడంతో పాటు భద్రతను పెంచి ప్రమాదాల నియంత్రణకు ఈ వ్యవస్థలు ఉపయోగపడుతున్నాయి. ఎన్‌హెచ్‌ఏఐ ఇప్పటికే వాహనాల రద్దీ, హైస్పీడ్ కారిడార్‌లపై కొత్త ప్రాజెక్టుల్లో ఏటీఎంఎస్‌ల ఏర్పాటును సాధారణ ప్రాజెక్టులో భాగంగానే ఉంటుందన్నారు. గత మూడేళ్లలో 1,12,561 కి.మీల జాతీయ రహదారులకు రోడ్డు భద్రతా ఆడిట్ నిర్వహించామని మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..**

# విచారణ వాయిదా

ఇచ్చేందుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆగస్టు 13కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది.కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసిన వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే.

# నక్షాలేని గ్రామాలకు తుదిరూపు

తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూ ములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయా లని అధికారులకు సూచించారు. కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కరీంనగర్, వరంగల్‌లో జోరు వానలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది. హైదరాబాద్: తూర్పు, పశ్చిమ ద్రోణి ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, హనుమకొండ, వరంగల్ , జనగామ, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు మిగతా జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉండడంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. అప్పుడప్పుడు జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం..**

బుధవారం ఉదయం నుంచి హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తోంది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి:మంత్రి పొన్నం**

రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 26/11 ఉగ్రవాది అబ్దుల్ అజీజ్ మృతి

**'ఆపరేషన్ సిందూర్'లో గాయపడి పాక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**భారత పార్లమెంట్‌పై దాడి (2001), 26/11 ముంబై ఉగ్రవాద దాడులలో కీలక పాత్ర పోషించిన లష్కర్ ఎ తోయిబా ఉగ్రవాది అబ్దుల్ అజీజ్ పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లో గల ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు .మీడియాకు అందిన వివరాల ప్రకారం మే 6న భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సమయంలో క్షిపణి దాడి కారణంగా అబ్దుల్ అజీజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇతను లష్కర్ ఎ తోయిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరికి అత్యంత సన్నిహితుడని సమాచారం.అబ్దుల్ అజీజ్ పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తోయిబాకు నిధులను అందించే అగ్రశ్రేణి నిర్వాహకుడు. సోషల్ మీడియాలో ఉగ్రవాది అబ్దుల్ అజీజ్ అంత్యక్రియలకు సంబంధించిన దృశ్యాలు ప?త్యక్షమయ్యాయి. వీటిలో డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరి, అబ్దుర్ రవూఫ్ తదితర సీనియర్ లష్కర్ నేతలు ఆయన మరణానికి దుఃఖిస్తున్నట్లు కనిపిస్తోంది. అజీజ్ గతంలో గల్ఫ్ దేశాలతో పాటు యూకే, యూఎస్‌లోని రాడికల్ ఇస్లామిస్ట్ గ్రూపులు, పాకిస్తాన్ కమ్యూనిటీల నుండి నిధులు సేకరించినట్లు తెలుస్తోంది. అలాగే వివిధ ఉగ్రవాద కార్యకలాపాలకు లాజిస్టిక్స్, ఆయుధ సరఫరా, నియామకాలను అజీజ్ చేపట్టాడని తెలుస్తోంది.అతని మృతి లష్కర్ ఎ తోయిబాకు తీరని లోటుగా ఉ?గ్రవాదనేతలు భావిస్తున్నారు. అబ్దుల్ అజీజ్ భారత్‌లో జరిగిన పలు ఉగ్రదాడులతో సంబంధం ఉంది. 2001 పార్లమెంట్ దాడికి పాకిస్తాన్ నుండి డబ్బు, పరికరాలను తరలించడంలో సహాయం చేశాడని నిఘా నివేదికలు తెలియజేస్తున్నాయి. 2006 ముంబై లోకల్ రైలు పేలుళ్లకు కూడా ఇతను ఆర్థిక సహాయం అందించాడని భావిస్తున్నారు. 2008 ముంబై దాడుల సమయంలో, అజీజ్ సముద్ర మార్గాల ద్వారా ఆయుధాలు, ఉపగ్రహ ఫోన్‌లను అందజేసినట్లు తెలుస్తోంది.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ
- దేశాయిపేట ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు
- శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ ప్రతినిధి, జులై 23 (జనంసాక్షి) :** పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యుఎంసి పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్థానిక కార్పొరేటర్ కావేటి కవితలతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రతులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇల్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మధ్య దళారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నదని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిస్థితిని 10 లక్షల రూపాయలకు పెంపు,కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి కల ఇందిరమ్మ ఇల్లు సొంతమయ్యేలా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల దేవదాయ శాఖకు 176 కోట్ల రూపాయలు ఆదాయం లభించిందని మంత్రి తెలిపారు. గతంలో చేసిన అభివృద్ధి తప్ప 10 పదేళ్లలో అభివృద్ధి జరగలేదన్నారు. కొండ దంపతులు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వల్లే ప్రజలు ఆశీర్వదించడం వల్ల ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తూ అన్ని డివిజన్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదిఖానను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలు తలచితే ఏదైనా సాధిస్తారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 6 గ్యారంటీలు మహిళల పేరు మీదే నామకరణం చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు 200% కాస్మోటిక్ చార్జీలను పెంచడం, పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు మెప్మా ద్వారా కుట్టించిన యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించి ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలను బలోపేతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, తూర్పులోని 5 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ ద్వారా ఐదు బస్సులను అద్దెపై నిర్వహించుకొనుటకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి కమ్యూనిటీ హాల్ లకు బదులు మ్యారేజ్ హాల్ లను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని, పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు చెల్లింపులు జరుపుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రుణం ఇప్పించడం జరుగుతుందన్నారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకునేలా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో మధ్య దళారుల సమయం లేకుండా చూడాలని, అలాంటి దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శుభం, కార్పొరేటర్ బసవరాజు కుమార్ బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్

- హాస్టళ్లో ఇక స్టీల్ పాత్రల వినియోగం
- గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలి
- ఓరియంటేషన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**హైదరాబాద్, జూలై23 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన ,ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆయన ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చుల అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపల్స్‌తో ఒరియంటేషన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు 'మిషన్ ప్రకృతి'పై కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకునే నాధుడు లేడని ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. ఉద్యోగుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రిన్సిపాళ్లకు సర్వీస్ మ్యాటర్ కు సంబంధిత అంశాలను నియమావళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో విద్యార్థులు డార్మెటరీల్లోనే పాఠాలు విని, అక్కడే తిన్న ఘటనలు విన్నప్పుడు ఎంతో బాధ కలిగింది. ఇకపై హాస్టళ్లను స్వయంగా పర్యటిస్తానన్నారు. సమస్యలు నేరుగా తెలుసుకుంటానని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకోసం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా గారికి ఇప్పటికే సూచనలు చేసినట్లు- చెప్పారు. ప్రతి హాస్టల్‌కు 15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఈ గురుకులాల్లోనే చదువుకున్న విద్యార్థినే. బాధ్యతలు తెలిసినవాడినని మంత్రి చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల డైట్ చార్జీలు, కాస్మెటిక్ ఛార్జీల పెంపుపై దృష్టి సారించలేదని తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెస్, కాస్మోటిక్ చార్జిలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యూనిఫాం, షూస్, పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ మేటర్, 010 పద్దు వేతనాలు, హెల్త్ కార్డుల పరిష్కారానికి ప్రభుత ముఖ్య కార్యదర్శితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే మెస్ విషయంలో అందులో జరిగే చిన్నపాటి లోటుపాట్లపై ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో బురద జల్లినా, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా. వి.ఎస్. అలగు వర్షిణి మాట్లాడుతూ ఇంతవరకు గురుకులలో చేపట్టిన విభిన్న వినూత్నమైన కార్యక్రమాలను ఆమె క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి పూర్తిగా అండదండలు అందిస్తారని చెప్పిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రభుత్వనికి అండగా ఉండడంతో సంస్థ మరిన్ని నూతన లక్ష్యాలను చేరగలదని ఆమె అభిప్రాయపడ్డారు.

# జీఓ 49పై ప్రతిపక్షాలు తప్పడు ప్రచారం మానుకోవాలి

- గత ప్రభుత్వం హయాంలోనే ప్రతిపాదనలు
- సిర్పూర్ ఎమ్మెల్యే దీక్ష మోడీ, నడ్డా దగ్గర చేయండి
- ఎమ్మెల్సీ విటల్, ఎక్స్ ఎంపీ బాబురావు



**కొమరం భీ మ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జులై 23 ( జనం సాక్షి) :** ఫారెస్ట్ కన్జర్వేషన్ రిజర్వు జీవో 49 పై ప్రతిపక్షా ఎమ్మెల్యేలు తప్పుడు ప్రచారం చేసి, ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ ఎంపీ సోయం బాబురావులు అన్నారు. బుధవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2018 సంవత్సరంలోనే టిఆర్ఎస్ పార్టీ హయాంలో అప్పటి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం కలిసి ఈ జీవో తయారు కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఈ జీవో అమలు గత బి ఆర్ ఎస్, బిజెపి ప్రభుత్వాల పుణ్యమేనని ఇందులో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఈ జీవనం రద్దు చేయకపోతే నెలరోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. హరీష్ బాబుకు అంతా చేయాలని ఉంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పార్టీ జాతీయ అధ్యక్షులు జెపినడ్డ వద్ద దీక్షలు చేసుకోవాలని సూచించారు. బిజెపి ఎంపీ నగేష్, ఎమ్మెల్యే హరీష్ బాబులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ ఎంపీ సోయం బాబురావు విమర్శించారు. ఈ జీవో రద్దు కోసం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు అంతా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద తెలపడంతో ఈ జీవోను అమలు కాకుండా నిలుపుదల చేసినట్లు వారు వివరించారు. 2018 అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించగా కేంద్రం తప్పనిసరి పరిస్థితుల్లో నేషనల్ కన్సర్వేటివ్ టైగర్ జోన్ గా 2022 ప్రకటించిందని పేర్కొన్నారు. గత మే 30 వ తేదీన ఈ జీవోను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తూ విడుదల చేసినట్లు వారు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో జిల్లా ప్రజలకు అన్యాయం కలిగించే ఈ జీవోను అమలు కానీయబోమని, అవసరమైతే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు దండే విటల్ పేర్కొన్నారు. అలాగే సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు ఒకవేళ ఈ జీవో అమలు జరిగితే రాజీనామా చేయాలని సవాలు విసిరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, జిల్లా పరిషత్ మాజీ సిడాం గణపతి ,కాగ జ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గజ్జిరామయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్, చింతల మానేపల్లి మండల మాజీ జెడ్పిటిసి డుబ్బుల నాన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సభ్యులు షబ్బీర్ హుస్సేన్, కలికోట రమణయ్య శరత్ ముదిరాజ్, రాచకొండ శ్రీ వర్ధన్ పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో రైతుల పంట పొలాలను కాపాడుతాం

- ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం



**స్టేషన్ ఘన్పూర్, జూలై 23 (జనంసాక్షి) :** దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గం లోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి రైట్ మెయిన్ కెనాల్ ద్వారా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసి, షేటర్లు ఓపెన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఘన పూర్ రిజర్వాయర్ రైట్ మెయిన్ కెనాల్ కింద 10 డిస్టి బ్యూటరీస్ అలాగే అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్ ద్వారా 20డిస్ట్రిబ్యూటరీస్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ కాలువల ద్వారా ద్వారా స్టేషన్ ఘనపూర్,వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాలకు సాగునీరుఅందుతుందని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటి వరకు సరైన వర్ష పాతం నమోదు కాలేదని అన్నారు.రైతులు నార్లు వేసుకొని వర్షం కోసం ఎదురుచూస్తున్నారని, రైతులు నాట్లు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి ఈ రోజు నీటిని విడుదల చెసినట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, రైతుల పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. రైతుల పంటలను కాపాడేందుకు ఆన్, ఆఫ్ పద్ధతిలో 10 రోజుల పాటు నీటిని విడుదల చేసి మరో పది రోజులు నీటి విడుదల ఆపనున్నట్లు తెలిపారు. ఈ విదంగా పంటలకు సాగు నీరు అందిస్తామని ఇందుకు రైతులు సహకరించాలని తెలిపారు. ప్రతీ రోజు గోదావరి నుండి నీటిని లిఫ్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నామని, ఏదేమైనా రైతుల పంటలకు నీరు అందించి పంట పొలాలను కాపాడే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. కొంత బిఆర్ఎస్ నాయకులు నోటికివచ్చినట్లు మాట్లాడుతున్నారని,వారిబాషా చుస్తే ఇలాంటి వారు రాజకీయాలలో ఉన్నారా అని బాధ కలుగుతుందని అన్నారు. సాగు నీటి విడుదల పై డ్రామా చేస్తున్నారని, మేము ఎలాగూ నీటిని విడుదల చేస్తామని తెలిసికూడా వాల్ల డ్రామాల వల్లనే విడుదల చేశారని రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నార ని దీనిని రైతులు గమనించాలని కోరారు. ఏది ఏమైనా రైతుల పంటలను కాపాడి తీరుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలు కుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో డీఎస్ వెంకన్న, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,నాయకులు శిరీష్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, రాపోలు మధుసూదన్ రెడ్డి,బూర్ల శంకర్,అజయ్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధు లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

### ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ రూరల్, జూలై 23(జనం సాక్షి) :** రైతులకు ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ మినీ ట్యాంక్‌బండ్ సమీపంలోని గాయత్రి ఫర్టిలైజర్‌తో పాటు కొండాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ప్యాకింగ్ లేబుళ్ళ, తయారీదారుల వివరాలు, గడువు తేదీలు, రిజిస్టర్లు,రసీదుల పుస్తకాలను పరిశీలించారు. అన్ని రికార్డులు సరిగ్గా నిర్వహించాలని యజమానులకు సూచించారు.రైతులకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు విక్రయించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్,వారి సాగు చేసిన పంటలు, భూమి విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు కొనకూడదని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎరువులు, క్రిమిసంహారక మందులు భూసారానికి అనుగుణంగా వాడాలని,అధికంగా వాడితే దిగుబడిపై ప్రభావం ఉంటుందని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్లు రాజు, సంతోష్,వ్యవసాయ విస్తరణ అధికారిణి రజిని,తదితరులు పాల్గొన్నారు.

# వరద ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

- గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- పర్యాటకులు పర్యటించకుండా సహకరించాలి
- పలు రకాల బొమ్మలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



**ములుగు ప్రతినిధి, జులై 23(జనంసాక్షి) :** భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లాలో ఎలాంటి ప్రాణా నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం సాయంకాలం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షుతన వరదలపై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్న ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు వరద ముప్పును ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను మంత్రి సీతక్క అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లుతూ ఉండడంతో పర్యాటకులు జల పాతాళ వద్దకు వెళ్లకుండా కట్టడి చేస్తూ పలు రకాల బొమ్మలతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వరదల కారణంగా నష్టపరిహారం చెల్లిస్తామే కానీ ప్రాణాలు మాత్రం తీసుకురాలేమని, నిరంతరం అధికారులు 24 గంటల పాటు విధులను నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. మన జిల్లాలో వంద కిలోమీటర్ల మేర గోదావరి పరివాహక ప్రాంతం ఉందని ఇతర రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిస్తే ఆ వర్షపు నీరంతా ఇక్కడి ప్రాంతం నుండే తరలిపోతూ గ్రామాలను ముంచేస్తుందని, 1986 సంవత్సరంలో జరిగిన సంఘటన భయాందోళనలు గురిచేసిందని, తిరిగి 2022, 2023 సంవత్సరాలలో పలు రకాల సంఘటనలు జరిగాయని వివరించారు. గతంలో ఇదే ప్రాంతంలో టర్నాడో సుడిగాలి కారణంగా లక్షలాది చెట్లు కూలిపోవడం జరిగిందని, అలాంటి సుడిగాలి గ్రామాల పైకి వస్తే ఎలాంటి విపత్తు జరుగుతుందో ఊహించ కుండా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నీరు గ్రామాల్లోకి రాకుండా ఏటూరునాగారం, మంగపేట మండల సమీపంలో కరకట్టల నిర్మాణం జరుగు తున్నదని తెలిపారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం పారిశు ద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మకమైన విద్య

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



**వరంగల్ ప్రతినిధి, జులై 23 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం వరంగల్ పట్టణంలోని దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి హాజరు పట్టికలు, రిజిష్టర్‌లు, తరగతి గదులను పరిశీలించారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతోందన్నారు. ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యా బోధన పట్ల విద్యార్థులకు నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థుల నమోదు హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాల ను పరిశు భ్రంగా ఉండాలని, వర్షాకాలంలో నీటి నిలువలు ఉండకుండా చూడాలని, పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలు లేకుండా చూడాలని, పాఠశాల ఆవరణలో ఎలక్ట్రిసిటీ స్విచ్ బోర్డు మరమత్తులు చేయించాలి వర్షాకాలంలో పాటించవలసిన జాగ్రత్తల తప్పనిసరిగా పాటించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తహసిల్దార్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కగార్ ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే



ఏ అసహజ మరణానికైనా ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. అది ప్రజల విశ్వాసమే కాదు, రాజ్యాంగం పేర్కొన్నది కూడా. ఇక ఎన్‌కౌంటర్ హత్యలంటే ఇంకా ఎక్కువ ప్రభుత్వాల బాధ్యత ఉంటుంది. గతంలో ఎన్‌కౌంటర్ అంటే ఎదురు కాల్పులని ప్రజలు అనుకునేవారు. కానీ అవి కూడా బూటకంగా మారడంతో 1995 మధుసూధన్ రాజ్ ఎన్‌కౌంటర్ తర్వాత జరిగిన న్యాయ పోరాటం బలమైన తీర్పుని ఇచ్చింది. అందులో భాగంగా ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులందరిపై హత్యానేరం 302 నమోదు కావాల్సింది న్యాయ వ్యవస్థ విచారణ తరువాతనే వారిని నిర్ధోషులుగా పరిగణించవచ్చు అనే తీర్పు వెలువడింది. కానీ ఆచరణలో ఎక్కడా అమలుకు నోచుకోలేకపోయింది. ఈ విషయాన్ని 2014లో సుప్రీం కోర్టుకూడా స్పష్టం చేసింది. కానీ పోలీసులు ఎన్‌కౌంటర్ పేరుతో లేపేస్తామని బెదిరింపులు, ఎన్‌కౌంటర్‌లు సహజంగా మారిపోయిన పరిస్థితి మనందరం చూస్తున్నాం. అందులో భాగంగానే దిశ కేసులో కేసు రీ-కన్‌స్ట్రక్షన్ పేరుతో సంఘటనా స్థలానికి తీసుకెళ్ళిన అనుమానితులను ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపిన స్థితిని జస్టిస్ సిర్‌పుర్‌కర్ కమీషన్ స్పష్టంగా మనకు ప్రకటించింది. ఇలా జరుగుతున్న హత్యాకాండలో ఇప్పటికి 6 వేలకు పైగా ఎన్‌కౌంటర్ హత్యలు జరిగాయి. 1 జనవరి 2024 ఉంచి ఆపరేషన్ కగార్ మొదలైన తరువాత ఇప్పటి వరకు 57 ఎన్‌కౌంటర్లలో 600లకు పైగా ఆదివాసీలు, మావోయిస్టులు అత్యంత కిరాతకంగా హత్యగావించబడ్డారు. కానీ ప్రభుత్వాలు ఏ ఒక్క ఎన్‌కౌంటర్ హత్యాకాండపై ప్రధానంగా డబుల్ ఇంజన్ సర్కార్ పాలన చేస్తున్న ప్రాంతాలలో హక్కుల సంఘాల నిజనిర్ధారణకు పూర్తిగా ఆటంకం ఏర్పడింది. ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమైన పాలనగా పౌరహక్కుల సంఘం భావిస్తుంది. రాజ్యాంగాన్ని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు రాజ్యాంగాన్నే అణచివేస్తే రాజ్యాంగ విలువలు స్ఫూర్తి కనుమరుగవుతున్న స్థితిలో దేశ భవిష్యత్తుపై మేధావులకు పూర్తి ఆందోళన నెలకొంది. కాబట్టి ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ఎన్‌కౌంటర్ హత్యాకాండను ఆపాలని ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని, శాంతి చర్చలను కొనసాగించాలని కాల్పుల విరమణను ప్రకటించాలని పౌరహక్కుల సంఘంగా డిమాండ్ చేస్తూ ప్రభుత్వాల పాలన ప్రజాస్వామికంగా లేకపోతే ప్రజల తిరుగుబాటు మరో రకంగా ఉంటుందనే విషయం మేము వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు.

గత 18 నెలలుగా కార్పొరేట్ల కోసం మోడీ-షా ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆదివాసీలపై యుద్ధం మధ్యభారత అడవుల్లోని అన్ని నదులలో నెత్తురును పారిస్తున్నది. దేశం మొత్తం ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని శాంతి చర్చలు కొనసాగించాలని ఒక బలమైన గొంతుకను వినిపిస్తున్నా, నిర్మూలిస్తాం, అంతమొందిస్తాం అనే ఒక హంతక భాషనే హంతక భాషనే కేంద్ర ప్రభుత్వం మాట్లాడుతున్నది. ప్రజాస్వామ్యంలో పాలకులుగా ఉన్నవాళ్ళు అనుసరించాల్సిన మార్గం అది కాదు, మాట్లాడాల్సిన భాష కాదని, మనందరం చెబుతున్నాం. ఇది కేవలం కార్పొరేట్ల కోసం మోడీ-షా ప్రభుత్వాలు బంధించి బందూకులతో అంతమొందించి ఎన్‌కౌంటర్‌గా ప్రకటిస్తున్న దుర్మార్గమైన పాలన అని మేధావి వర్గం ఘోషిస్తున్నది. వారి శక్తి కూడా సరిపోకుండా చేయడం కోసమే 2018లో భీమా కొరెగావ్ ఊపా కుట్ర కేసులో అనేక మంది మేధావులను ఇప్పటి వరకు జైలుపాలు చేసింది. ఒకరిద్దరినైతే వ్యవస్థీకృత హత్యకు కూడా గురి చేసింది. 70, 80 ఏళ్ళ వృద్ధులు ఆదివాసీల కోసం ప్రజల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం నిరంతరం మాట్లాడినవాళ్ళు, ఉద్యమించిన వాళ్ళు. అందులో ఫాదర్ స్టాన్‌స్వామి, ప్రొఫెసర్ సాయిబాబా ముందు వరుసలో నిలబడ్డారు. ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రచయితులు కూడా అవార్డు వాపసీ ఉద్యమాన్ని కూడా కొనసాగించారు. నేరస్థుడే కాని పాండునరోటే జైళ్ళోనే అంతమొందించబడ్డాడు. ఇది ఒకవైపున్నటువంటి దేశ సామాజిక పరిస్థితి. మరొక వైపు చట్టం, న్యాయస్థానాలు పేద ప్రజలకు ఉపయోగపడడం లేదని కొంత మంది ఉద్యమకారులు సాయుధ పోరాటలను నమ్ముకొని సాయుధ ఉద్యమాలను కొనసాగిస్తున్నారు. అవి ఈశాన్యతూర్పు రాష్ట్రాలలో జాతి సాయుధ ఉద్యమాలుగా కొనసాగుతున్నాయి. మధ్య భారతంలో విప్లవోద్యమాలుగా సాయుధ పోరాటాలు కొనసాగుతున్నాయి. అవి ఇప్పటివరకు ఏవి కూడా నిశ్శబ్ధం కాలేక పోయాయి. కానీ మణిపూర్‌లో మాత్రం కూకీ, మైథీ తెగల మధ్య పూడ్చలేని వెలితిని సృష్టించి శతృవులుగా చూపెట్టి ఒకరినొకరు అంతమొందించే స్థితికి డబుల్ ఇంజన్ సర్కార్ మోడీ ప్రభుత్వం చేరిపోయింది. కనీసం అక్కడనైనా సరే కూకీ తెగల సహాయంతో మణిపూర్‌లో కూడా ప్రజాస్వామిక హక్కుల సంఘాల సమన్వయం సంస్థ నిజనిర్ధారణ చేయగలిగింది. కానీ మధ్యభారతంలో 18 నెలలుగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ హత్యాకాండపై ఏ ఒక్క హక్కుల సంఘం కూడా చత్తీస్‌ఘడ్‌లో నిజనిర్ధారణ నిర్వహించలేక పోయింది. నిజమంటే మోడీషాలకు ఎంత భయమో అర్థం చేసుకోవచ్చు. ఏ ప్రభుత్వమైనా తన పాలనా కాలంలో జరిగిన అన్ని ఘటనలపై ప్రజల వైపు నుంచి కూడా సత్యశోధనకు సిద్ధపడ్డప్పుడే ఆ పాలనలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ విలువలు నిలబడి ఉంటాయి. అందరినీ, అన్ని సంస్థలను నిశ్శబ్ధం చేసి పాలకుడుగా ఆదివాసీల రక్తాన్ని పారిస్తూ నరసంహారాన్ని కొనసాగించడం అమిత్‌షా లాంటి పోలీసు మంత్రులే కాదు ఎవరైనా చేయగలుగుతారు. కానీ విలువలకు నిజాయితీకి నిలబడి ఉండడమే ప్రజాస్వామిక వాదులుగా వారి కర్తవ్యం. దేశాధినేతలుగా ఉన్నందుకు వారి నియంత్రణలో అన్ని సాయుధ సైనిక బలగాలన్ని వారి ఆధీనంలో ఉంటాయి. కానీ అలా అనుకొనే 1975లో ఇందిరాగాంధీ కూడా ఎమర్జెన్సీ విధించి ప్రజల వ్యతిరేకతను మూటకట్టుకోవడంలో ముందుంది. అంతే కాక ఆపరేషన్ బ్లూస్టార్ విషయంలో తాను కొనసాగించిన హత్యాకాండతో రక్షక అనుచరుడే హంతకుడుగా మారాడు. ఇవి చరిత్రలో జరిగిన కొన్ని సత్యాలు. కానీ నేడు మోడీ అమిత్‌షాలు కొనసాగిస్తున్న మారణ హోమం నరసంహారం వెలుగుచూడడం లేదు. మీడియా మొత్తం మోడీ నియంత్రణలోకి వెళ్ళిపోయింది. అంతర్జాతీయ మీడియాను కూడా నియంత్రించే స్థాయికి ప్రభుత్వం బలపడింది. మీడియా ముఖేష్ చంద్రాకర్ జర్నలిస్టులాగా హత్యగావించబడింది.

దేశంలో ప్రశ్నించడానికి మేధావులను లేకుండా చేయడమే ఊపా నిర్బంధ కాండ బలంగా కొనసాగించాయి. దేశంలో ఉద్యమించే ప్రజాసంఘాలు ఏవీ లేకుండా అన్ని సంఘాల నాయకత్వాలను ఊపా కేసులలో ఇరికించి ఎన్‌ఐఏతో దాడులు చేయించి ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారు. మహారాష్ట్ర ప్రభుత్వమైతే ఒక అడుగు ముందుకేసి అర్బన్ నక్సల్స్‌పై ఒక నిర్బంధ చట్టాన్నే తీసుకువచ్చారు. ఉద్యమించిన రైతాంగానికి కూడా నిర్బంధంలోభాగంగా హత్యలు చేసి ఆ ఉద్యమాన్ని అణచలేక తాను ప్రవేశ పెట్టిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోగలిగారు. దేశంలో కాశ్మీర్ నుంచి కేరళ వరకు అన్ని నిర్బంధ చట్టాల అమలు తప్ప మరొకటి జరగడం లేదు. మొత్తంగా 2014 నుంచి మోడీ ప్రభుత్వం అమలులోకి వచ్చిన కాలం నుంచి ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగైపోతున్నది. ప్రజల మధ్య కుల మత ద్వేశాలను విపరీతంగా పెంచి పోషిస్తున్నారు. ప్రధానమైన ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ అంశాలను ఉనికిలోకి రాకుండా చేసి ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకున్నాయి. విద్యా వైద్యం ఉద్యోగ కల్పన అన్ని కూడా ప్రైవేటు రంగం చేతికి వెళ్ళిపోతున్నాయి. ప్రతీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలన్ని కూడా తమ ప్రత్యర్థుల వైఫల్యాలను దుర్మార్గాలను బయటికి తీయడంలోనే తమ కాలాన్ని వెచ్చిస్తున్నాయి. మన రాష్ట్రం కూడా అందుకు మినహాయింపు కాదు. తెలంగాణ రాకముందు మనకున్న ఆకాంక్షల్లో ఏ ఒక్క ఆకాంక్ష కూడా నెరవేరడం లేదు. ఐడిపిఎల్ ప్రాగాటూల్స్‌తో పాటు మూతబడ్డ ఏ పరిశ్రమ కూడా తెరవబడడం లేదు. యూనివర్సిటీలు కూడా ప్రైవేటీకరించబడ్డాయి. ఆకాంక్షలు నెరవేరకుండానే ఉద్యమాలు పుడతాయి, అది కూడా సాయుధ రూపం తీసుకోవచ్చు. ఉద్యమించిన విద్యార్థి సంఘాలను, యువజన సంఘాలను, వామపక్ష పార్టీలను అర్బన్ నక్సల్ పేరుతో అణచివేతకు గురి చేస్తున్నాయి. ఇది మన రాష్ట్రంలో కూడా కొనసాగుతున్నది. మన రాష్ట్రంలో కూడా ఆపరేషన్ కగార్ హత్యాకాండ కొనసాగింది. అది దామరతోగ్, కరకగూడం, చల్పాక ఎన్‌కౌంటర్ల రూపంలో కొనసాగింది. 14 మంది రాష్ట్ర పరిధిలో ఎన్‌కౌంటర్ హత్యకు గురయ్యారు. ఇందులో చల్పాక ఎన్‌కౌంటర్ మాత్రమే నిజనిర్ధారణ చేయగలిగింది. కరకుగూడెం నిజనిర్ధారణకు బయలుదేరిన 16 మంది సభ్యుల బృందాన్ని అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ప్రజా ఉద్యమాల మూలంగా చివరికి చల్పాక ఎన్‌కౌంటర్ మాత్రం నిజనిర్ధారణ చేయగలిగింది. కానీ చత్తీస్‌ఘఢ్‌లో జరిగిన 50కి పైగా ఎన్‌కౌంటర్లలోఏ ఒక్క ఎన్‌కౌంటర్‌పై కూడా ఇంత వరకు నిజనిర్ధారణ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించలేదు, అంత సాహసం చేయలేకపోతున్నది. ఒక రకంగా జరిగినవన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లే. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో హక్కుల సంఘాల నేతలుగా ప్రజాస్వామిక వాదులుగా ఉన్నటువంటి బేలాబాటియా, మాళిని సుబ్రహ్మణ్యం, సోని సోరీలను కూడా నిజనిర్ధారణ చేయలేని నిరంకుశమైన నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వాలు మాత్రం నిజమైన ఎన్‌కౌంటర్లుగా ప్రచారం చేస్తున్నాయి. లొంగిపోతే తప్ప మీకు జీవించే హక్కు లేదన్నట్లుగా నిరంతరం హత్యాకాండను కొనసాగిస్తున్నది. దానికి కోవర్టులను ఇన్ఫార్మర్లను విరివిగా ఉపయోగిస్తూ చట్టఉల్లంఘనకు పాల్పడుతున్నాయి. నిజంగా మోడీషా ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైనట్లుగా ప్రకటించుకున్నాయి తప్ప రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేయడం లేదన్నది మనందరం గుర్తిస్తున్న ఒక సత్యం. మోడీనే రాజ్యాంగబద్ధంగా నడుచుకున్నట్లయితే ఎందుకు నిజనిర్ధారణకు సత్యశోధనకు అవకాశం ఇవ్వడం లేదు. ఒక రకంగా ప్రభుత్వం కొనసాగుతున్న హత్యాకాండ కాబట్టే నిజాలు బయటికి వస్తే మోడీషాలు వారి వెనక ఉన్న కార్పొరేట్ల బండారం బయటికి వస్తుందని భయపడుతున్నది. కానీ పాలకులు ఎప్పటికైనా గుర్తుంచుకోవలసింది ప్రభుత్వాలు అధికారం ఉన్నప్పుడు బలంగా ఉండవచ్చు. కానీ అధికారం శాశ్వతం కాదు. కనుక మీరు ప్రతిపక్షంలోకి వచ్చినప్పుడు ప్రజల్లోకి వచ్చినపుడు ప్రజలు మిమ్మల్ని నిలదీయడంలో వెనుకంజ వేయరు. అది ప్రజలకు ఉన్నటువంటి ఒక హక్కు. అధికారంలో ఉన్నంత మాత్రాన నేనేం చేసినా చెల్లుతుందనే అహంకారాన్ని అధికారం దిగిపోయాకనైనా సరే ప్రశ్నించగలుగుతారు. ముద్దాయిగా సమాజం ముందు నిలబడతారు. అప్పుడు ప్రజలు వేసిన శిక్షను తప్పించుకోవడం ఎవరి తరం కాదు. ఇప్పటికైనా పౌర హక్కుల సంఘంగా పాలకులకు తెలియచెబుతున్నది ప్రజాస్వామిక బద్ధంగా రాజ్యాంగ బద్ధంగా ప్రాధమిక హక్కులను ప్రజలందరికీ అమలుపరిచే విధంగా మీరు పాలన చేయాలి. అది మీ బాధ్యత కూడా. కేవలం కార్పొరేట్లకోసమే పాలన చేయాలి అనుకుంటే ఇది కార్పొరేట్ల దేశం కాదు. 90% పేద మధ్యతరగతి ప్రజలు ఉన్న భారత దేశం. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ యుద్ధాన్ని వెనక్కి తీసుకోవాలని అణచివేతకు గురవుతున్న పత్రికా స్వేచ్ఛను భావప్రకటనా స్వేచ్ఛకు అవకాశాలు కల్పించాలని అదే ప్రజాస్వామ్యానికి ఉన్న మౌళిక లక్షణమని దాన్ని గుర్తించడమే మీ యొక్క కనీస బాధ్యతగా మరొకసారి గుర్తుచేస్తున్నాం. ఇప్పటికైనా జరిగిన అన్ని ఎన్‌కౌంటర్ హత్యాకాండలపై హక్కుల సంఘాలతో పాటు సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుకు ప్రపంచం ముందుకు తీసుకురావల్సిన బాధ్యత కూడా మీపైనే ఉందని ఆ బాధ్యతను ఖచ్చితంగా నిర్వర్తించాలని పౌరహక్కుల సంఘంగా మోడీ-షా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది. ఒకవైపు లొంగుబాట్లు, మరొక వైపు హత్యాకాండతో ఉద్యమాన్ని అణచివేసానని మార్చి 30, 2026 మహూర్తం తేది కల్లా ముగిసిపోతుందని మరీ మరీ ప్రకటనలు చేస్తున్నారు. కానీ ఉద్యమాలకున్న స్వభావం ఆ విధంగా ఉండచకపోవచ్చు, ఎందుకంటే నక్సల్బరీని నిశ్శబ్ధం చేస్తే జగిత్యాల-సిరిసిల్లా పోరాటాలు పుట్టుకొచ్చాయి. ఉత్తర తెలంగాణను నిశ్శబ్ధం చేస్తే నల్లమల్ల విస్తరించింది. నల్లమల్లపై ఉక్కుపాదం మోపితే దండకారణ్యం దండుకట్టింది. ఆ దండుపై భారత సైనిక దండు దాడి చేస్తున్నది. దండకారణ్యం కూడా నిశ్శబ్ధం కావచ్చేమో కానీ స్వేచ్ఛ, సమానత్వం హక్కుల అమలు లేనంత కాలం ఉద్యమాలు పుడుతూనే ఉంటాయి, అవసరం మేరకు వాటికి అవసరమైన రూపాల్లో కొనసాగుతూనే ఉంటాయి. పోరాటాలను, ఉద్యమాలను ముహూర్త తేదీలు నిర్ణయించి నిశ్శబ్ధం చేయలేరనేది ఒక సత్యంగా మీరు ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగం అమలైతే సగం ఉద్యమాలు ఉద్భవించడమే జరగదు. అణచివేత లోంచే ఉద్యమాలు పుడుతున్నాయనే సత్యాన్ని తెలుసుకొని పాలకులు తమ పాలనను సరిదిద్దుకోవాల్సిందిగా హక్కుల సంఘంగా ప్రభుత్వాల దృష్టికి తీసుకువస్తున్నాం.



ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం

## నీ చెంతే...

నేను నీకు మేఘాల గుండా
ముద్దులు పంపుతున్నాను
దూరాన నువ్వున్నా,
నా గుండె దడలు మేఘాలపై వ్రాసి,
గాలి వీచే దారుల్లో పంపిస్తున్నాను.
వర్షం పడినప్పుడు
ప్రతి చినుకులో నా ముద్దు దాగి
ఉంటుంది,
నీ పెదవులపై తాకి,
నా ఉనికిని గుర్తు చేస్తుంది.
ఆ చినుకులు జారిపడుతున్నప్పుడు
వాటితో పాటు
నా శ్వాస, నా ప్రేమ, నా తపన
అన్నీ నీ దేహాన్ని తాకుతాయి
నువ్వు కనురెప్పలు మూసుకుని ఆ
చినుకుల్ని అనుభవించు,
అప్పుడు నేను నీ దగ్గరే ఉన్నట్టు
గుర్తిస్తావు

-బాలాజీ పోతుల
8179283830

## డెడ్ లైన్!

మావోయిస్టులను
అంతం చేసేందుకు
డెడ్ లైన్!డెడ్ లైన్!

బ్యాంకుల్లోని ప్రజల
ధనాన్ని అప్పులుగా
కోట్లు ఎత్తేసి విదేశాల్లో
కులుకుతున్న వాళ్లెవరు?
వీళ్ళకులేదా డెడ్ లైన్?
కుంభకోణం గాళ్ళు

హంతకముఠాలు
అత్యాచారం గాళ్ళు
రౌడీలు మాఫియాలు
వీళ్ళకులేదా డెడ్ లైన్?
నక్స్ లైట్లు దేశభక్తులు

అన్నాడు గ్రేట్ ఎన్టిఆర్
వీళ్ళకు మీరు డెడ్ లైన్
ఎవరికి ఎవరు డెడ్ లైన్
దేనినిబట్టి గీస్తారో తెల్సా
ప్రజలకోసం త్యాగాలు



చేసేవాళ్ళు
దేశద్రోహులా?
సంపదలుకాజేసేవాళ్ళు
దేశభక్తులా? త్వరలోనే
జనం గీస్తారు డెడ్ లైన్!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

## కవనహృదయం కవితోదయం

కవనహృదయం కవితోదయం
(ఉదయసందేశం)



ప్రభాతవేళ
ప్రాణులనులెమ్మంటుంది
ప్రకృతిహేళ
పరికించరమ్మంటుంది
మొగ్గలు పొడుచుకొస్తాయి
ఆలోచనలు తన్నుకొస్తాయి

కిరణాలు దూసుకొస్తాయి
అంధకారము పారిపోతుంది
దృశ్యాలు ఆకట్టుకొంటాయి
మనసులు పొంగిపొర్లుతాయి

విషయాలు వెన్నుతడతాయి
భావాలు బయటకొస్తాయి
అక్షరాలు అల్లమంటాయి
పదాలు పరచమంటాయి

తలుపులు తెరువమంటాయి
తలపులు తోచుకొనివస్తాయి

పంక్తులు పొదుగుతాయి
చరణాలు ఒదుగుతాయి

కలాలు కదులుతాయి
కాగితాలు నిండుతాయి
కవితలు ఉదయిస్తాయి
వెలుగులు విరజిమ్ముతాయి

మదులు మురిసిపోతాయి
హృదులు ఉల్లాసపడతాయి
సూర్యోదయము
చూడమంటుంది
కవితోదయము
చదవమంటుంది

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం



## లోపల బయట

సైకిల్ ఆగగానే బెల్లు వినగానే
పాలోడని గుర్తుపట్టి
మెల్లగా చిన్నగా
మెట్లు దిగుతూ
ఆశగా ఆకలిగా డైమండ్
కళ్ళతో చూస్తూ
వచ్చినవాడు పాలోసి
వెళ్ళిపోతే
ఆలస్యం చేయలేదు
నిమిషం ఆగలేదు
వాటా పోసేసి ఆకలి తీర్చేసి
ఆ గృహిణికి
ఇద్దరు కన్నపిల్లలు లోపల
ఇద్దరు దత్తపిల్లులు బయట

కోటం చంద్రశేఖర్
9492043348

# భారతదేశంలో సహకార ఉద్యమం



భారతదేశంలో సహకార ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆర్థిక, సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది. సహకార సంఘాల భావన పరస్పర స్వయం-సహాయ సూత్రం, ఉమ్మడి ప్రయోజనాల కోసం వనరుల సమీకరణపై ఆధారపడి ఉంటుంది. ఈ సంఘాలు సభ్యులకు సేవలు అందించడమే కాక, వారి యాజమాన్యంలో నిర్వహించబడతాయి. ఈ ఉద్యమం 1900ల లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో మొదటి సహకార క్రెడిట్ సొసైటీతో ప్రారంభమైంది. వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి రైతులను రక్షించడానికి, వారికి సరసమైన ధరలతో రుణాలు అందించడానికి ఈ సంఘం ఏర్పాటైంది. ఈ సంఘం విజయం దేశవ్యాప్తంగా ఇతర సహకార సంఘాల స్థాపనకు దారితీసింది.


సహకార ఉద్యమం అనేక దశాబ్దాలుగా అభివృద్ధి చెందింది. 1912లో కోఆపరేటివ్ సొసైటీస్ చట్టం రూపొందించబడి, సహకార సంఘాల నియంత్రణకు మార్గం సుగమం చేసింది. తర్వాత 1952లో ఈ చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వచ్చి, సహకార సంఘాలకు సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను అందించింది. ఈ చట్టాలు సంఘాల నిర్వహణ, పనితీరును మెరుగుపరిచాయి. భారతదేశంలో సహకార సంఘాలు వివిధ రకాలుగా విభజించబడ్డాయి, వీటిలో వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు సరసమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ పెట్టుబడులను అందిస్తాయి. వినియోగదారుల సహకార సంఘాలు నాణ్యమైన వస్తువులు, సేవలను సరసమైన ధరలకు అందిస్తాయి, ఆహారం, గృహనిర్మాణం, ఆరోగ్య సంరక్షణ రంగాలలో పనిచేస్తాయి. క్రెడిట్ కోఆపరేటివ్‌లు ఆర్థికంగా బలహీన వర్గాలకు సరసమైన రుణాలను అందిస్తాయి, అయితే హౌసింగ్ కోఆపరేటివ్‌లు సభ్యులకు సరసమైన గృహాలను నిర్మించి, కేటాయిస్తాయి.సహకార సంఘాలు భారత ఆర్థిక వ్యవస్థలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఆర్థిక, సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. వ్యవసాయ రంగంలో రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా వృద్ధికి దోహదపడ్డాయి. ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో, బలహీన వర్గాలకు రుణ సౌకర్యాలు అందించడంలో కూడా ఈ సంఘాలు కీలకంగా వ్యవహరించాయి. గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాలు గణనీయమైన ప్రభావం చూపాయి. గ్రామీణ ప్రజలకు సరసమైన వ్యవసాయ పెట్టుబడులు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయి. అలాగే, గ్రామీణ వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి శిక్షణ, మద్దతు అందించాయి.

అయితే, సహకార సంఘాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల ప్రయోజనాల గురించి అవగాహన లేకపోవడం, తగినంత ప్రచారం లేకపోవడం ఒక ప్రధాన సమస్య. వనరుల కొరత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆర్థిక సహాయం లభించకపోవడం వీటి సామర్థ్యాన్ని దెబ్బతీస్తోంది. పేలవమైన పరిపాలన, నిర్వహణా సామర్థ్యాల కొరత, అధికార దుర్వినియోగం, అవినీతి, పరిపాలనలో నిర్లక్ష్యం వంటి సమస్యలు కూడా ఉన్నాయి. ఇతర ఆర్థిక సంస్థల నుండి వచ్చే పోటీ కూడా సహకార సంఘాలకు సవాలుగా మారింది. ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టింది. 1963లో స్థాపించబడిన నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సిడిసి) వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాలలో సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకార బ్యాంకులను ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాలకు సరసమైన రుణాలను అందిస్తోంది. భారతదేశంలో సహకార సంఘాల విజయ గాథలు అనేకం ఉన్నాయి. అమూల్ డెయిరీ కోఆపరేటివ్, 3.6 మిలియన్ల సభ్యులతో, ప్రపంచంలోనే అతిపెద్ద డైరీ కోఆపరేటివ్‌లలో ఒకటిగా నిలిచింది. 1946లో స్థాపించబడిన ఈ సంఘం పాల ఉత్పత్తిదారులకు మార్కెట్‌లను అందుబాటులోకి తెచ్చి, మెరుగైన ధరలను అందించింది. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ , 36,000 మంది సభ్యులతో, 1967లో స్థాపించబడి, రైతులకు సరసమైన ఎరువులను అందిస్తోంది. నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 8,000 మంది సభ్యులతో, 1958లో స్థాపించబడి, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తోంది. సహకార సంఘాల భవిష్యత్తు అవకాశాలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రభుత్వం యొక్క నిరంతర మద్దతు, కార్యక్రమాలతో, ఈ సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక, సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. భారతదేశంలో సహకార ఉద్యమం దేశ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతూ, మరింత అభివృద్ధి చెందుతుందని ఆశించబడుతోంది. భారతదేశంలో సహకార ఉద్యమం గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడం లో, వ్యవసాయ రంగం వృద్ధికి, ఆర్థిక చేరికకు, గ్రామీణ వ్యవస్థాపకతకు గణనీయంగా దోహదపడింది. సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రభుత్వ మద్దతు, కార్యక్రమాలు ఈ సంఘాలకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్నాయి. రాబోయే సంవత్సరాల్లో సహకార సంఘాలు దేశ అభివృద్ధిలో మరింత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆశిద్దాం.

దండెబోయిన అశోక్ యాదవ్,
గెజిటెడ్ హెడ్మాస్టర్, పెద్దమదూర్, జనగాం.
9440521990.

# కామ్రేడ్ అచ్యుతానందన్

## కేరళ రాజకీయ చరిత్రలో ఒక అమర ఆదర్శం



2025 జులై 21న కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) (సీపీఎం) దిగ్గజ నాయకుడు వెలియం శంకరన్ అచ్యుతానందన్ (వీఎస్) 101 సంవత్సరాల వయసులో తిరువనంతపురంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. గుండెపోటు కారణంగా జూన్ 23, 2025న ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కేరళ రాజకీయాల్లో దాదాపు ఏడు దశాబ్దాల పాటు ప్రజాహితం కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఈ మహోన్నత వ్యక్తి, కమ్యూనిస్ట్ ఆదర్శాలకు నిలువెత్తు స్ఫూర్తిగా నిలిచారు. వీఎస్ అచ్యుతానందన్ జీవితం, ఆయన రాజకీయ ప్రస్థానం, పార్టీలో, ప్రభుత్వంలో నిర్వహించిన పదవులు, ప్రజలకు అందించిన సేవలు కేరళ చరిత్రలో ఒక అమర గాథగా నిలిచిపోతాయి.

నిరుపేద కుటుంబం నుండి రాజకీయ శిఖరం వరకు అచ్యుతానందన్ అనేక స్థాయిలలో నిజాయితీకి మారుపేరుగా ప్రజల కోసం, పార్టీ కోసం జీవితాంతం అంకిత భావంతో పనిచేశారు. 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజ జిల్లా పున్నప్రాలో వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్, బాల్యంలోనే తీవ్ర ఆర్థిక కష్టాలను ఎదుర్కొన్నారు. నాలుగేళ్ల వయసులో తల్లిని, 11 ఏళ్ల వయసులో తండ్రిని కోల్పోయిన ఆయన, ఏడవ తరగతి తర్వాత చదువును ఆపివేయాల్సి వచ్చింది. తన అన్న వద్ద టైలరింగ్ షాప్‌లో, ఆ తర్వాత కోయిర్ ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేసిన అచ్యుతానందన్, స్వాతంత్ర్య సమరంలో భాగంగా ట్రావన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటాల్లో పాల్గొని జైలు శిక్షలను అనుభవించారు. 1938లో ట్రావన్‌కోర్ స్టేట్ కాంగ్రెస్‌లో చేరిన ఆయన, 1940లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ)లో సభ్యుడయ్యారు. ఈ సమయంలోనే ఆయన రాజకీయ జీవితం బలమైన పునాదులపై ఆరంభమైంది.

1964లో సీపీఐలో చీలిక తర్వాత, అచ్యుతానందన్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) స్థాపనలో 32 మంది వ్యవస్థాపక సభ్యులలో ఒకరిగా కీలక పాత్ర పోషించారు. 1957లో సీపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నికైన ఆయన, 1980 నుండి 1992 వరకు సీపీఎం కేరళ రాష్ట్ర కార్యదర్శిగా, 1985 నుండి 2009 వరకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2009లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన నాయకత్వంలో సీపీఎం కేరళలో బలమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. కార్మిక, రైతు ఉద్యమాలకు ఆయన దిశానిర్దేశం చేసిన తీరు, పార్టీలో ఆయన స్థానాన్ని అజేయమైనదిగా చేసింది.

అచ్యుతానందన్ 1967 నుండి 2016 వరకు కేరళ శాసనసభకు వరుసగా ఎన్నికయ్యారు. 1991-1996, 2001-2006, 2011-2016 కాలంలో మూడుసార్లు ప్రతిపక్ష నేతగా సేవలందించారు. 2006లో మలంపుజా నియోజకవర్గం నుండి గెలిచి, 82 ఏళ్ల వయసులో కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, భారతదేశంలో అత్యంత వయోవృద్ధ ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. 2006 నుండి 2011 వరకు ఆయన నాయకత్వంలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం కేరళలో సంస్కరణలు, ప్రజాకర్షక పథకాల ద్వారా గుర్తింపు పొందింది. 2016 నుండి 2021 వరకు క్యాబినెట్ హోదాతో పరిపాలనా సంస్కరణల కమిషన్ ఛైర్మన్‌గా ఆయన సేవలు అందించారు.

అచ్యుతానందన్ జీవితం ప్రజాహితం కోసం అంకితమైన పోరాటంతో నిండి ఉంది. కార్మిక, రైతు హక్కుల కోసం ఆయన చేసిన సమరం, కేరళలో సామాజిక న్యాయం కోసం ఒక బలమైన గొంతుకగా మారింది. ఆయన ప్రసంగ శైలి, మలయాళీ గ్రామీణ యాస, వ్యంగ్యం, హాస్యంతో నిండి ఉండేది, ఇది ప్రజలను ఆకర్షించింది. ముఖ్యమంత్రిగా ఆయన పరిపాలనలో పారదర్శకత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించారు. భూసంస్కరణలు, పరిశ్రమల అభివృద్ధి, ఆరోగ్య, విద్యా రంగాల్లో ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేశాయి. అచ్యుతానందన్ నిరాడంబర జీవనశైలి, నిజాయితీ, రాజకీయ ఆదర్శాల పట్ల నిబద్ధత ఆయనను "కామ్రేడ్ వీఎస్"గా ప్రజల హృదయాల్లో నిలిపింది.

అచ్యుతానందన్ రాజకీయ జీవితం అనేక విజయాలతో పాటు సవాళ్లను కూడా ఎదుర్కొంది. సీపీఎం లోపల గ్రూపుల మధ్య విభేదాలు, పార్టీలో ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలపై విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యమంత్రిగా ఆయన పరిపాలనలో కొన్ని సంస్కరణలు విజయవంతమైనప్పటికీ, ఆర్థిక వృద్ధి, ఆధునీకరణ వంటి అంశాల్లో వేగం తగ్గినట్లు కొందరు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, ఆయన రాజకీయ జీవితంలో నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావం ఎన్నటికీ విమర్శకు గురికాలేదు. కేరళ రాజకీయాల్లో ఆయన ప్రభావం, సీపీఎం బలోపేతానికి ఆయన చేసిన కృషి ఆయన విమర్శకులను సైతం గౌరవించేలా చేసింది.

ఆయన కేరళకు శాశ్వత గుర్తు. అచ్యుతానందన్ రాజకీయ జీవితం కేరళ ప్రజలకు ఒక స్ఫూర్తిదాయక కథ. ఆయన నిరాడంబర జీవనం, ప్రజాహితం కోసం అవిశ్రాంత పోరాటం, కమ్యూనిస్ట్ ఆదర్శాల పట్ల అచంచల నిబద్ధత ఆయనను ఒక ఆదర్శ నాయకుడిగా నిలిపాయి. ఆయన అంత్యక్రియలు అలప్పుజాలో జరిగాయి, అక్కడ ఆయన పార్థివదేహాన్ని గౌరవప్రదంగా సందర్శించేందుకు వేలాది మంది ప్రజలు, రాజకీయ నాయకులు తరలివచ్చారు. ఆయన మరణం కేరళ రాజకీయాల్లో ఒక శకం ముగింపును సూచిస్తుంది, అయితే ఆయన ఆదర్శాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తాయి.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

- ప్రతి ఒక్క జర్నలిస్టుకు సొంతిల్లు
- ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, జూలై 23 (జనంసాక్షి) :** సమాజంలో జర్నలిస్టులకు, జర్నలిజానికి ఎంతో గౌరవం ఉందని, విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి అవసరమని ఒక్క జర్నలిస్టు తప్పు చేసిన జర్నలిజానికే అది మచ్చలా మారుతుందని జర్నలిస్టులు నిజా నిజాలను ఎత్తిచూపుతూ నిక్కచ్చి వార్తలు రాయాలని, జర్నలిజం విలువలు కాపాడేందుకు ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి జిల్లా చిట్యాల రోడ్డులోనీ ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐ జె యూ) తృతీయ మహాసభలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు కొందరు జర్నలిస్టులు నాయకుల గుర్తింపు కోసం వెంపర్లాడతారని జర్నలిజం అనేది పార్టీలకతీతంగా పనిచేస్తూ నిజాలను నిర్భయంగా రాయాలన్నారు.వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గురించి ఎవ్వరు కూడా ఆహా ఓహో వార్తలు రాయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పథకాల మంచిని మంచిగా చెడును చెడుగా రాస్తే చాలు అన్నారు.వ్యక్తులపై ఉన్న వేదాభిప్రాయాలను వ్యక్తిగతంగానే ఉండనివ్వాలని జర్నలిజన్లో వ్యక్తిగత వ్యత్యాసాలకు తావివ్వకుండా వార్తలు రాస్తే బాగుంటుందని సూచించారు.ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసేలా వార్తలుండాలని ఆయన కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి గారు బాధ్యతలు చేపట్టారని జర్నలిజానికి రాష్ట్ర సర్కార్ పూర్తిస్థాయి గుర్తింపునిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టులకి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను చూసుకుంటానన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వటం తో పాటు ఇంటి నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయిస్తామన్నారు.వనపర్తి నియోజకవర్గం గత 60 ఏళ్ల నుంచి అభివృద్ధిలో ముందుందని అన్నారు.రాజావారి కాలంలోనే వనపర్తి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఉండేదని, ఆ కాలంలోనే అన్నదాతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సప్త సముద్రలు నిర్మించిన చరిత్ర వనపర్తి నియోజకవర్గంకు ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి జిల్లాలో ఈ మహాసభలు నిర్వహించి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్అలీ ని అభినందిస్తూ సన్మానించారు.తాను పదవిలో ఉన్నంతకాలం జర్నలిస్టులకు అండగా ఉంటానని.. ఎక్కడ ఏ సమస్య ఉన్న మండలాల వారిగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి మండలంలోనూ జర్నలిస్టులకు ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జిల్లాలోని ఆయా మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**బిజినేపల్లి, జూలై 23 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా ఎస్పీ స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, గ్రామాలలో జరిగే క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా డ్రగ్స్, గంజాయి సరఫరా అయ్యే ప్రాంతాలలో గట్టినిగా ఏర్పాటు చేయాలని పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మమేకమై వాళ్ళ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎస్సై వెంకటేష్కు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళలు ఆనందం

- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జూలై 23 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ నిర్వహించడం మహాలక్ష్మి పథకం సంబరాలలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలోనే ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని గొప్ప పని మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి మహిళల పట్ల చిత్తశుద్ధితో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించమని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వలన ఎంతో మంది పేద మహిళలకు వారు ప్రయాణం వల్ల ఎంతో మేలు జరుగుతుందని, వారికి ఆర్థికంగా కూడా ఎంతో ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ లో నూతనంగా 30 బస్సులు మంజూరైనట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదం జరుగుతే ఆర్టీసీ తరఫున ప్రభుత్వ వారికి ఇన్సూరెన్స్ కూడా అందిస్తున్నామని అన్నారు. అనంతరం తడ్కల్ -పిట్లం-కంగ్టి నూతన బస్సును ప్రారంభించి అదే బస్సులో బస్సు డిపో నుండి సాయిబాబా ఫంక్షన్ హాల్ వరకు ఎమ్మెల్యే బస్సులో ప్రయాణించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా ఆర్టీసీ సేవలు

- తాండూరు డిపో పరిధిలో కోటి 30 లక్షల మంది ఉచిత ప్రయాణం
- మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి
- మహిళల సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతం
- డిపో మేనేజర్ సురేష్ కుమార్



**తాండూరు, జూలై 23 (జనంసాక్షి) :** పేద మధ్య తరగతి మహిళలకు ఉచిత ప్రయాణం అందించి మహిళలకు ఆర్థికంగా ఆర్టీసీ అండగా నిలిచిందని మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది ఉచిత ప్రయాణం చేసిన సందర్భంగా బుధవారం తాండూర్ ఆర్టీసీ డిపోలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. తాండూరు డిపో పరిధిలో కోటి 30 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం సాగించి రూ . 50.93 కోట్లు ఆదా చేసుకున్నారని అన్నారు.ప్రతిరోజు సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ సిబ్బందికి ఏలాంటి ఇబ్బందులు ఉన్నా తాము ముందుంటామని తెలిపారు. తాండూరు ఆర్టిసి డిపో మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులు మహిళలు అందరి సహకారంతో మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఈ ఘనత మా డ్రైవర్లు కండక్టర్లకు దక్కుతుందని తెలిపారు. ప్రతి గ్రామానికి సమయానుకూలంగా బస్సులను నడిపించి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా కందనెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గాయత్రి, పూజ, ప్రసన్న, అనుబాయి, మదీనా అనే 5 మంది విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకులు, ఆర్టీసీ డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో నీటి నిల్వను నిర్మూలించండి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్



**శేరిలింగంపల్లి, జూలై 23 (జనంసాక్షి) :** వర్షాకాలం ముగిసే వరకు జలమండలి, హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ నీటి నిల్వ లేకుండా చూడాలని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సూచించారు. ఈ మేరకు గత రెండు రోజులుగా నగరంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం ఆయన శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి హఫీజ్పేట్ డివిజన్ హెచ్డిఎఫ్సి వద్ద భారీగా ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్, హఫీజ్పేట్ డివిజన్ సిఆర్ ఫౌండేషన్ వాటర్ లాగింగ్ పాయింట్ ను హైడ్రా కమీషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో కొద్దిపాటి వర్షానికే లోతట్టు ప్రాంతాలు జలమయమవుతుంటాయని, ప్రధానంగా రోడ్లు వర్షపు నీటితో నిండి ఉండడం, మురుగునీటి కాలువలు పొంగిపొర్లుతుండడంవల్ల కొన్ని ప్రధాన ప్రదేశాలలో భారీ స్థాయిలో నీరు నిల్వ ఉండడం వల్ల ప్రయాణికులు, పాత చారులు, వాహనదారులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుండడం జరుగుతుందని, కొందరు అవగాహనాలేమితో వర్షపు నీటిలో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడంతో పాటు ప్రమాదాలకు గురవుతుంటారని అన్నారు. నీటి నిల్వ ప్రాంతాల వల్ల ఓవైపు లోతట్టు ప్రాంతాలన్నీ వర్షపు నీటితో మునిగిపోవడం, సాధారణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతుందని, ఇలాంటి వాటి నివారణకు హైడ్రా విభాగం అధికారులు, సిబ్బంది జిహెచ్ఎంసి, ఇరిగేషన్, ట్రాఫిక్ విభాగం అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకొని ఎక్కడ వాటర్ లాగింగ్ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వర్షం నీటిని దారి మళ్లించి కాల్వల ద్వారా, ఇతర మార్గాలలో పల్లపు ప్రాంతాలకు పంపించి వేస్తే ప్రజా రవాణాకు అంతరాయం లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి అలంపూర్ వంద పడకల ఆసుపత్రి



**మానవపాడు, జూలై 23 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గం.. ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో రెండేళ్ల క్రితం నిర్మించిన 100 పడకల ఆసుపత్రి బుధవారం ప్రారంభమైంది. అలంపూర్ చౌరస్తాలో 21 కోట్లతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని అధికారులు వినియోగంలోకి తీసుకొచ్చారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అవసరమైన డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఇన్చార్జి సూపరిండెంట్ సయ్యద్ బాషా తెలిపారు. మరో రెండు వారాల్లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ఘన ఏర్పాట్లు లేకుండానే కేవలం పేషెంట్ ఓపితోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరిగింది. ఏడు మంది డాక్టర్లు, 15 మంది సిబ్బందితో మొదలైన వంద పడకల ఆసుపత్రి సేవల ప్రజలు వినియోగించుకోవాలని.. మరియు ప్రస్తుతానికి సాధారణ ఓపి సేవలు మాత్రమే అందుబాటులోకి ఉన్నాయని. తెలిపిన డాక్టర్లు.. మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపిన సివిల్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్.. మరికొంత సామాగ్రితో పాటు వైద్యుల నియమాకం జరగాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, మానవపాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, ఉండవల్లి అధ్యక్షులు గోపాల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పుల్లూరు బేక్కేసుల శ్రీకాంత్, లింగనవాయి అడ్డాకుల రాము, రమణ, క్యాతూరు మద్దిలేటిలు మాట్లాడుతూ అలంపూరు మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ సందర్శించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వైద్యశాఖ అధికారులతో మాట్లాడి అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రిను ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జడ్చర్ల, జూలై 23 (జనంసాక్షి) :** జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని లింగంపేట గ్రామం వద్ద దుందుభి వాగు నీటి ప్రవాహాన్ని బుధవారం జిల్లా ఎస్పీ డి. జానకి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పొలాలకు వెళ్లే సమయంలో, అవసరాల నిమిత్తం వాగులు దాటే సందర్భాలలో అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలని, అవసరం లేకపోతే వాగులు దాటి వెళ్లకూడదన్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు ఇలాంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. అధికార యంత్రాంగం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలో జాతీయ రహదారి 167 వ నిర్మాణ పనులు నడుస్తున్న నేపథ్యంలో, సిగ్నల్ గడ్డ దగ్గర జరుగుతున్న పనులను ఎస్పీ పరిశీలించి, అక్కడ నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ను సరైన మార్గాలపై దారిమళ్లించేలా చర్యలు తీసుకోవాలని జడ్చర్ల పోలీసు అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల సీఐ కమలాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**మహమ్మదాబాద్, గండీడ్/జూలై 23 (జనంసాక్షి) :** మండల పరిధిలో రుసుంపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్ను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఏఐ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని అనేకమంది విద్యార్థులకు తెలుగు,ఆంగ్లము,గణితంలలో ఏఐ ద్వారా విద్యార్థి స్థాయికి అనుగుణంగా విద్యాబోధన అందించేందుకు సుగమం అవుతుందని ఏఐ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకి చిన్ననాటి నుండే అధునాతనమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మన ప్రజాప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తూ మారుమూల ప్రాంతంలోని రుసుంపల్లిలో ఏఐ ద్వారా విద్యాబోధనగావించటం అదేవిధంగా ప్రతీ నియోజకవర్గానికి 200 కోట్లతో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభిస్తుండటం ప్రభుత్వ సాహసోపేత నిర్ణయమని తెలిపారు. అదేవిధంగా ఇక్కడున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఈవిధంగా నాలెడ్జ్ షేరింగ్ చేయాలి విద్యార్థుల విద్యాభివృద్ధికోసం అనునిత్యం తపించటం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ, శ్రీనివాస్, సీఎంఓ బాలునాయక్, ఎంఈఓ ఆర్.జనార్దన్, మండల అధ్యక్షుడు, జితేందర్ రెడ్డి, హెచ్ఎం కేఎం.చంద్రకాంత్, గాధిర్యాల్ పాఠశాల ఏచ్ఎం.మహేశ్వర్, వెంకటేష్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ను శుభ్రంగా ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**తాండూరు, జూలై 23 (జనంసాక్షి) :** నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఐసియు, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్, ఐసిటిసి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను ఆసుపత్రి లో ప్రతి రూమ్ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని సంబం ధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఓపిని తనిఖీ చేశారు. ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ కు వివిధ పరీక్షల నిమిత్తం ప్రవేట్ ల్యాబ్కి పంపించరాదని, ఆదేశించారు మందుల రూమును పరిశీలించి అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఆసుపత్రిలో పైభాగం కురవకుండా తగిన ఏర్పాట్లు చేయాలనీ, అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న మైనర్ రిపేర్ పనులను చేయించాలని పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్ కుమార్కు ఆదేశించించారు. అనంతరం మాత, శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ విభాగాలకు సంబందించిన గదులను పరిశీలించారు. రోజుకు ఎంతమంది గర్భిణీ స్త్రీలు వస్తున్నారు, రికార్డ్స్ రాస్తున్నారా, సరిపోను మందులు అందుబాటులో ఉన్నాయా, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని, ఆసుపత్రిపై భాగంలో వర్షపు నీరు నిలువ కుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కొడంగల్ మెడికల్ కళాశాలకు సంబంధించి నూతన భవననిర్మాణ పనులను పరిశీలించారు. అన్ని మౌలిక సౌకర్యాలతో కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలనీ సంబంధిత అధికారుల కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జి జి ఎచ్ మాలతీ, సూపరింటెండెంట్ సునీత, తహసీల్దార్ తార సింగ్, ఆర్ ఎం ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్ ఇ ఇ ఉమేష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యోగా కేంద్రం భవనం నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**మల్దకల్, జూలై 23 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి,తగిన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో సహజ ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి.రిజిస్ట్రేషన్, చెక్ అప్ వంద శాతం జరిగేలా చూడాలని అన్నారు.అవసరమైన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు.ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని,వర్షకాలంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు,ఇతర పరీక్షలను వేగంగా పూర్తి చేసి తక్షణ రోగనిర్ణయం చేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు చేస్తున్న యోగా కేంద్రం భవన నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, డాక్టర్ స్వరూప రాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
24 జూలై 2025

# నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీకి లాభాలు చేకూర్చింది కాంగ్రెస్

- మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించింది
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, జూలై 23 (జనంసాక్షి) :** డిసెంబర్ 9, 2023న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ప్రారంభించి నేటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళలకు సన్మాన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము తెలంగాణ సెంటిమెంట్ మీద అధికారం పొంది ఆర్టీసీని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీకి పూర్వవైభం తీసుకురావడంతో పాటు మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు.తద్వారా 2023 డిసెంబర్ 9 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, ఇందుకు ప్రభుత్వం తరపున ఆర్టీసీకి రూ. 6680 కోట్లు విడతల వారిగా చెల్లించడం జరిగిందన్నారు.ఆర్టీసీకి ఆక్యుపెన్సీ పెరిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వనపర్తి బస్ డిపో ద్వారా 2014 నుండి 2023 వరకు ఆర్టీసీ రూ. 57 లక్షలు ఆర్జిస్తే, డిసెంబర్, 9 నుండి ఒక్క సంవత్సరంలోనే రూ. 12.4 కోట్లు, 2024-25 లో 23.09 కోట్లు,ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కోట్లు లాభం ఆర్జించినట్లు తెలితాజేశారు.అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తున్నందుకు ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం, సోలార్ విద్యుత్ వంటి అన్ని పథకాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో వనపర్తి జిల్లాను సందర్శించనున్నారనీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసి ప్రాత భోయసవం చేయనున్నారని తెలిపారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఏ కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు.అనంతరం వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రతినిధులు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 23 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.ఈ ఏడాది చివరి వరకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రివైజ్డ్ ప్రతిపాదనలు ఉంటే పంపించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ. శరత్ చంద్రారెడ్డి, ఏ ఈ అభిలాష్ పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

- కలెక్టర్ రాహుల్ రాజ్
- మెదక్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సంబురాలు



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 23 (జనంసాక్షి) :** మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం మెదక్ ఆర్టీసీ. ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 09 డిసెంబర్ 2023 నుండి మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల సార్లు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2.72 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 81.04 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో మన జిల్లా పరిధిలో కొత్తగా 08 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్టీసీ సంస్థ ద్వారా అన్ని రోజులు ప్రజలకు విశేష సేవలు అందిస్తూ మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు, సిబంధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డి. యం సురేఖ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్స్ వీరబాబు, సుగుణాకర్ విద్యార్థినీ విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలి

- జిఓ 25ను సవరించాలి
- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామి రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 23 (జనం సాక్షి) :** పిఆర్సిని వెంటనే అమలు చేయాలని టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామి రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఉపాధ్యాయ నాయకులు మెదక్ జిల్లా మెదక్ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. పిఆర్సి నివేదికను వెలువరించి జూలై 2023 నుండి వెంటనే పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 25 ను సవరించాలని,ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న 5 డిఏలలో కనీసం 2 డిఏ లైనా ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన సిపిఎస్ రద్దు ,పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలన్నారు. బేసిక్ పే ప్రకటించాలన్నారు.మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘల పోరాట కమిటీ నాయకులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, నాచారం శేఖర్, సురేందర్,పిండి నాగరాజు, పీర్ సింగ్, పోచయ్య, గణేష్, ప్రేమ్ కుమార్, శ్యామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్



**తూప్రాన్, జూలై 23 (జనం సాక్షి) :** అనారోగ్యంత ఆసుపత్రిలో పాలై నా వారికి కి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమని కాళ్లకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎల్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్ తెలిపారు కాలకల్ గ్రామానికి చెందిన నేతి కుంట లక్ష్మణ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 26500 చెక్కు అందజేసిన సందర్భంగా మాట్లాడారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జ్ ఎల్ శ్రీనివాస్ గౌడ్ గ్రామ అధ్యక్షుడు కొత్త కాపుశ్రీనివాస్ ముదిరాజ్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్ సీనియర్ నాయకులు వీరబోయిన గోపాల్ ముదిరాజ్ మాదం శెట్టి వెంకటేష్ గుప్తా అచ్చగోని ప్రభాకర్ గౌడ్ వీరబోయిన మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**మాగనూర్, జూలై 23 (జనం సాక్షి) :** ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సర్వీస్ సమస్యలను, ఆర్థికమైన సమస్యలను చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్నందున వాటన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ విధానా న్ని రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలి అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాల న్నారు. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఇఒ పోస్టులను మంజూరు చేయాలని పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వాలని కోరారు.రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండిం గ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యా యులకు వెంటనే వాళ్ళ సొంత జిల్లాలకు సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యల సాధన కోసం ఉద్యమించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి. జిల్లా కార్యదర్శి రాజేష్ కుమార్. జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్. డిటిఎఫ్ మండల అధ్యక్షురాలు స్పందన. ఉపాధ్యా యులు బాబు రెడ్డి. రామకృష్ణ చారి. ప్రాణేశాచారి. శ్రీనివాసు లు .వెంకట్ రాములు, దుబ్బన్న. ఉపాధ్యాయు నిలు విజయలక్ష్మి, కళావతి, అనిత, రమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష రైతన్నకు రక్ష

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 23 (జనం సాక్షి) :** భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి రైతు వేదికలో లారస్ ల్యాబ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇక్రిసాట్ సంయుక్తంగా కలిసి రైతులు వ్యవసాయ సంక్షేమం కోసం భూ పరీక్ష వాహనం ద్వారా రైతుల ముంగిట్లోకి భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను నేల ఆరోగ్య కార్డు రూపంలో అందించడం మరియు పంటలకు సరైన మోతాదులో రసాయన ఎరువుల వినియోగం ద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించడం తద్వారా అధిక దిగుబడులు సాధించుకుంటూ నేల సంరక్షణ దోహదం చేయడం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని అన్నారు. ఈ వాహనం ద్వారా రైతు పొలం నుండి సేకరించిన మట్టి నమూనాలను ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి రైతులకు నేల ఆరోగ్య కార్డును అందజేయడం జరుగుతుందన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, మీ పొలానికి ఏ రకాల ఎరువులు అవసరమో తెలుసుకోవచ్చు మరియు తదనుగుణంగా పంటలను సాగు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం హవేలీఘన్పూర్ మండలం కుచాన్పల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు ఇక్రిసాట్ వారి ద్వారా భూసార పరీక్షలు నిర్వహణ అనే అంశంపై క్షుణ్ణంగా విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.

## సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**వీపనగండ్ల, జూలై 23 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థుల గణిత సామర్థ్యాలను తెలుసుకొని గణితంలో మెలకువలను విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు సులువైన పద్ధతిలో ఉపాధ్యాయులు బోధన చేయాలని అన్నారు. తదనంతరం మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న ఆరోగ్య చికిత్స గురించి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు ఇచ్చే టీకాల గురించి, గర్భవతులకు అందుతున్న వసతుల గురించి, ఓపీలో నమోదైన రోగులగురించి వివరాలు తెలుసుకున్నారు. వర్షాకాలంలో ప్రజలకు వచ్చే అనారోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ చైతన్య, డాక్టర్ పరిమిల, వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఉన్నారు.

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం దోహదం


- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి




**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 23 (జనం సాక్షి) :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం ఎంతో దోహద పడుతోందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) పథకంలో భాగంగా ఈ ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ద్వారా 6680 కోట్ల టికెట్ చార్జీలను ఆదా చేసుకోవడం జరిగిందన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన మహాలక్ష్మి పథకం సంబరాల కార్యక్రమానికి కలెక్టర్,ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు జరుగుతున్న మహాలక్ష్మి పథకాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని చెప్పారు. మన నారాయణపేట ఆర్టీసీ డిపో నుంచి ఇప్పటి వరకు 1.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 70.87 కోట్లు ఆదా చేసుకున్నారని ఆమె తెలిపారు.డిపో మాడ్రనైజేషన్, కొత్త బస్సులు కొనుగోలు కోసం అధికారులు దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ..ఇది పండగ రోజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం ప్రారంభించిన తొలి పథకం మహాలక్ష్మి పథకం అని తెలిపారు.దానితో పాటు ఆరోగ్య శ్రీ కూడా అమలు చేసిందన్నారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించిన చార్జీలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని ఆమె స్పష్టం చేశారు. మన డిపో నుంచి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన1.43 కోట్ల మహిళల బస్సు ఛార్జీలను నారాయణపేట డిపోకు 70.87 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రూ.70 కోట్ల ఆదాయం మన ఆర్టీసీ డిపో కు వచ్చిందని చెప్పారు. ఇదే కాకుండా జిల్లాలోని నర్వ, ఉట్కూర్, దామరగిద్ద మండలాలకు చెందిన మహిళా సంఘాలకు ప్రభుత్వం బస్సులను సబ్సిడీ పై కొనుగోలు చేసి ఇచ్చి వాటిని ఆర్టీసీ కి ఇవ్వడం ద్వారా ఆయా మహిళా సంఘాల సభ్యులకు నెలకు 69 వేల ఆదాయం వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.మహిళల కోసం ఎంతో చేస్తున్న ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలని ఆమె కోరారు. మహిళలు మాత్రం ఇంట్లో చెప్పకుండా బస్సులు ఎక్కి ప్రయాణించవద్దని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు బస్సుల్లో ఎక్కువసార్లు ప్రయాణించిన కొంతమంది మహిళలను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే మహాలక్ష్మి పథకం పై ఇటీవలే పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. చివరగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వంద శాతం హాజరు ఉండాలి

- అనుమతి లేకుండా గైర్హాజరు కావద్దు
- ప్రభుత్వ హాస్పిటల్ లోనే డెలివరీ లు కావాలి
- యూరియా నిల్వల గురించి డిస్ప్లే ఉండాలి
- సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి
- రైతు ఫోన్ నెంబర్ తో సహా అమ్మకాల వివరాలు ఉండాలి
- రఘునాథ్ పల్లి మండలం లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- జెడ్పీహెచ్ఎస్, పీహెచ్సీ, ఫర్టిలైజర్ షాప్‌లను సందర్శించిన కలెక్టర్



**జనగామ ప్రతినిధి, జూలై 23(జనంసాక్షి):** జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, పీహెచ్ సి, ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందర్శించారు ముందుగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లిన కలెక్టర్... ఈరోజు హాజరైన టీచర్ల వివరాలను రిజిస్టర్, అలాగే మధ్యాహ్న భోజనం కి సంబందించిన రిజిస్టర్ లని పరిశీలించారు.అనంతరం క్లాస్ రూం లకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాల పైన మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, మధ్యాహ్న భోజనం బాగుంటుంద.. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని.. అలాగే ఫుడ్ కమిటీ లో ఉన్న విద్యార్థులు ప్రత్యేకంగా... భోజనం నాణ్యత గురించి అడిగారు. కూరగాయలను, కిరాణం సామాగ్రి ని ఎప్పటికప్పుడు చెక్ చేయాలన్నారు.10 వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... వంద శాతం అందరూ పాస్ అవ్వాలన్నారు. హైఎస్ట్ మార్క్ లు వచ్చేలా కృషి చేయాలన్నరు. ఏ ఏ విద్యార్థులు ఏ సబ్జెక్ట్ ల్లో వీక్ గా ఉన్నారో ఒక్కో విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్‌లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులు పాఠశాలకి వచ్చేలా మానటరింగ్ చేయాలన్నారు. చివరగా మధ్యాహ్న భోజన తయారీ ని కలెక్టర్ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులకు.. ఎంత క్వాంటిటీ తో వంట తయారు చేస్తున్నారని... పరిశుభ్రమైన నీటి తోనే వంట చేయాలని.. తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. అనంతరం పీహెచ్సి ని సందర్శించి.. అధికారుల అటెండెన్స్ రిజిస్టర్, ఓపీ, టీబీ ముక్తా భారత్ అభియాన్, గర్భిణీల నమోదు కి సంబందించిన రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అన్ని అంశాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నరు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే డెలివరీ లు చేయాలనీ.. అందులోను నార్మల్ డెలివరీ లు అయ్యేలా చూడాలన్నారు.చివరగా.. మండలం లోని వెంకటేశ్వర, లక్ష్మి ఫర్టిలైజర్ షాప్ లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు.షాప్ ముందు పెట్టిన యూరియా నిల్వల బోర్డు ను కలెక్టర్ ముందుగా పరిశీలించి... ఆ తర్వాత... ఇప్పటివరకు ఎంత మంది రైతులకు యూరియా అమ్మారు? ఏ విధంగా అమ్మకాల ప్రక్రియ జరుగుతుంది, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారు అని షాప్ యాజమాన్యం ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం లో ఉన్న స్థాక్ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లో ఎలాంటి యూరియా కొరత లేదని.... అనవసరం గా కొరత సృష్టి స్తే ఉపేక్షించేది లేదన్నారు.పక్కాగా అమ్మకాలు జరగాలని.. ఏ రైతుకు ఎంత అమ్ముతున్నారో... వారి ఫోన్ నెంబర్ తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, మండల తహసిల్దార్ ఎంపీడీవో, మెడికల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- రాళ్లవాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి/ నూగూరు వెంకటాపురం, జూలై 23 (జనంసాక్షి) :** జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. బుదవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల యాకన్న గూడెం రాళ్ళ వాగు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు మరమ్మతులకు గురైన వంతెనను కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ కురిసిన అధిక వర్షాలతో రాళ్లవాగు సమీపంలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి వరద నీటి ప్రవాహంతో కొట్టుకుపోయిందని, ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిందని తెలిపారు. వచ్చే మూడు రోజులలో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాగులు, వంకలు, చెరువులు, గోదావరి ఉగ్ర రూపం దాల్చి ప్రవహించే అవకాశం ఉందని వరద నీరు చేరి రోడ్లు పై వచ్చినప్పుడు ప్రజలు, వాహనాదారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, గోదావరి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజల సౌకర్యార్థం పునరవాస కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో పురాతన కాలం నాటి శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉంటున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించాలనీ అవసరమైన బోటు రెస్క్యూ టీమ్ సిద్ధంగా ఏటూరు నాగారం అందుబాటు లో ఉన్నదని, గర్భిణి స్త్రీలను స్థానిక ఆసుపత్రి తరలించాలనీ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, దోమల మందు పిచికారి చేయాలనీ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, జిల్లా మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, మండల అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి



**ములుగు బ్యూరో, జూలై23 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో వారం రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున లోతట్టు ప్రాంతాలలో మరియు గోదావరి పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా వరద ప్రవాహం ఉన్న వంతెనలు,కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని,తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని మరియు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని,ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షిణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డిడిఆర్ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- పిజి ఎంజెపి గురుకుల పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల తనిఖీ



**రేగొండ, జూలై 23 (జనంసాక్షి) :** విద్యా వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ అపర్ణకు సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వంటకు ఉపయోగించే కూరగాయలు, పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు. ఏదేనిన సమస్య ఏర్పడితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ ఉంచడానికి ప్రత్యేక ర్యాక్ లు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి జబ్బులతో ఆసుపత్రికి వస్తున్నారు అని దయచేసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన వారి వివరాలు వెంటనే పై అధికారులకు తెలుపాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన ముదస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఆసుపత్రి వైద్యులు డా హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మామునూరు విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టాలి

- కేంద్రం మంత్రిని కోరిన మాజీ ఎంపీ సీతారాం నాయక్
- సానుకూలంగా స్పందించిన కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు



**మహబూబాబాద్ ప్రతినిధి, జులై 23 (జనం సాక్షి):** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెం, వరంగల్ (మామునూర్)లో విమానాశ్రయాలు నిర్మించే విషయంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ ఆచార్య అజ్మీరా సీతారాం నాయక్ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సీతారాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కొత్తగూడెం మామునూరు విమానాశ్రయాలు నిర్మించే విషయంలో చిత్తశుద్ధితో ఉన్నామని తెలిపారు కొత్తగూడెం విమానాశ్రయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా సరియైన ప్రదేశాన్ని చూపించకపోడడంతో కొంత సమయం పట్టిందని వరంగల్ విమానాశ్రయం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని, డీపీర్ లో ఉన్న విధంగా ఎనిమిది వందల ఎకరాల భూమిని కేటాయించాలి కానీ ఆరు వందల ఎకరాలు మాత్రమే కేటాయించింది మిగతా రెండు వండల ఎకరాల భూమి కేటాయింపు చేస్తే వెంటనే పని ప్రారంభం చేస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విమానాశ్రయాలపై ఎంత ఖర్చు అయినా కేంద్రం భరించి రాష్ట్రంలో రెండు చోట్లా విమానాశ్రయం నిర్మాణం చేయాలని వారు కోరారు. విమానాశ్రయ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని త్వరగా నిర్మాణం చేసేందుకు సిద్ధంగా మా మంత్రిత్వశాఖ ఉన్నదని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారన్నారు.

# అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన కె.అనిల్ కుమార్



**మహబూబాబాద్ బ్యూరో, జులై 23(జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా కె.అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ల ను కలిసి పూల మొక్క అందజేశారు. కె.అనిల్ కుమార్ గతంలో హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా, మహబూబ్ నగర్, రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేశారు. అనంతరం మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తహసిల్దార్ రాజేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సునీల్ తదితర సిబ్బంది అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

- ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ బ్యూరో, జూలై 23 (జనంసాక్షి) :** రైతులకు ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ మినీ ట్యాంక్‌బండ్ సమీపంలోని గాయత్రి ఫర్టిలైజర్‌తో పాటు కొండాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ప్యాకింగ్ లేబుళ్లు, తయారీదారుల వివరాలు, గడువు తేదీలు, రిజిస్టర్లు, రసీదుల పుస్తకాలను పరిశీలించారు. అన్ని రికార్డులు సరిగ్గా నిర్వహించాలని యజమానులకు సూచించారు. రైతులకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు విక్రయించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారి సాగు చేసిన పంటలు, భూమి విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు కొనకూడదని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు భూసారానికి అనుగుణంగా వాడాలని, అధికంగా వాడితే దిగుబడిపై ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్లు రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# కూలిన ఇంటి ప్రహరీ గోడ..

**చెన్నారావుపేట, జూలై 23 (జనం సాక్షి):** క్రషర్ మిల్లులో బాంబ్ బ్లాస్టింగ్ చేయడంతో ఇంటి ప్రహరీ గోడ కూలిన సంఘటన మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారులోని లచ్చి నాయక్ తండ (రామ్ సింగ్ తండా)లో బుధవారం వెలుగులోకి వచ్చింది. ఇదే తండాకు చెందిన మాలోత్ ఉమ్లకు చెందిన ఇంటి ప్రహరీ గోడ పక్కనే ఉన్న క్రషర్ మిల్లులో బాంబు బ్లాస్ట్ చేయడంతో మంగళవారం రాత్రి కూలినట్లు తెలిపాడు. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

## ఆన్‌లైన్‌లో చీర ఆర్డర్ చేస్తే రూ.25 వేలు మాయం!

**చెన్నారావుపేట, జూలై 23 (జనంసాక్షి):** ఆన్ లైన్ లో చీర ఆర్డర్ చేస్తే బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న రూ.25 వేలు మాయమైన సంఘటన మండలంలోని కోనాపురం గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన ఓ మహిళ ఆన్ లైన్ ఫ్లిప్ కార్ట్ లో రూ.692 కు ఒక చీరను బుక్ చేసింది. ఇదే ఆసరా చేసుకున్న సైబర్ నేరగాడు ఆమె నెంబర్ కు ఫోన్ చేసి ఫ్లిప్ కార్ట్ లో చీర బుక్ చేసుకున్నారు కదా మీ చీర మీ ఇంటికి రావాలంటే నేను ఒక లింకు పంపిస్తున్న ఆ లింకును నొక్కండి అని చెప్పడంతో ఆ మహిళ ఆ లింకును నొక్కింది. దీంతో వెంటనే తన అకౌంట్లో ఉన్న రూ.25 వేలు కట్ అయినట్లుగా మెసేజ్ వచ్చింది. దీంతో లబోదిబోమంటూ బాధిత మహిళ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# మత్స్యకారులు వేటకు వెళ్లరాదు

- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



**ఏటూరునాగారం, జులై 23(జనంసాక్షి) :** ఏజెన్సీలో భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ఏఎస్పీ శివమ ఉపాధ్యాయ తెలిపారు. ఈ నెల 26 వరకు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలియజేయడం జరిగింద ని, గోదావరి నది ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల మత్స్యకారులు ఎవరు కూడా గోదావరి నది మరియు జంపన్న వాగు లోకి చేపలు పట్టుటకు వెళ్ళకూడదన్నారు. సామాన్య ప్రజానీకం కూడా గోదావరి నది వెంబడి ప్రయాణించరాదని, గ్రామాలు ఏవైనా ముంపుకు గురైన లేదా గ్రామాల్లోకి వరద నీరు వచ్చినట్లయితే ప్రజలు స్థానిక పోలీస్ లకు సమాచార ఇవ్వాలని, వారు మీకు తగిన సహాయం చేయగలరని అన్నారు వెంకటాపురం నుండి చర్ల వైపు పోవు రహదారి, యాకన్నగూడెం దగ్గర ప్రజా రవాణా కు అంతరాయం ఏర్పడింది. కాబట్టి ప్రత్యమ్నాయ మార్గంలో వెళ్లాలని ఏఎస్పీ తెలిపారు.

# ఆర్టీసీపై నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం

- ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలో పయనిస్తున్నది
- జనగామ డిపో లో 2.26 కోట్ల మహిళలు ప్రయాణం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



**జనగామ ప్రతినిధి, జూలై 23 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఆర్టీసీ ని బలోపేతం చేయడమే కాక నమ్మకాన్ని పెంచినట్లు అయిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం జనగామ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంతో విజయవంతంగా ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలో పయనిస్తున్నందున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ...ఒక్క జనగామ డిపో లో 2.26 కోట్ల మహిళలు ప్రయాణించి 108.96 కోట్లు ఆర్టీసీ ప్రగతి సాధించినట్లు తెలియజేశారు. ఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఎనలేనిదని మహిళలు ఎక్కని బస్సు లేదన్నారు. బస్సుల ద్వారా ఆదాయం సమకూరడంతో మహిళా సంఘాలు బస్ లను కొనుగోలు చేసి తద్వారా లబ్ధి పొందడమే కాక ఆ బస్సులకు యజమానులుగా మారారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు సాధికారిత దిశగా కొనసాగటం ఇది ఒక తార్కాణంగా పేర్కొన్నారు. ఏ ఎస్ పి పండేరి చేతన్ నితిన్ మాట్లాడుతూ... ఆర్టీసీ సంస్థ లాభాల బాటల పయనించడం సంతోషకరంగా ఉందన్నారు. అందుకు మహాలక్ష్మి పథకమే కారణంగా తెలియజేశారు. బస్టాండ్ లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ వస్తువులను జాగ్రత్తపరుచుకోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రయాణికులకు మరింత భద్రత కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి ఆర్టీసీ ప్రగతిని తెలియజేస్తూ ఒకప్పుడు 36 వేల మంది ప్రయాణించే ఈ ప్రాంతం 56 వేల మంది ప్రయాణికులతో 66% మహిళలతోనే ప్రయాణాలు కొనసాగుతున్నట్లు వివరించారు.

# కాళేశ్వరంలో ఛత్తీస్‌గడ్ ఎమ్మెల్యే పూజలు



**కాళేశ్వరం , జూలై 23 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని చత్తీస్గడ్ రాష్ట్ర బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మాండవి బుధవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు మర్యాద పూర్వక స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించగా అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందజేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు లేతకరి రాజబాబు, నిట్టూరి నగేష్ ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 24 జూలై 2025

# ఆగస్టు 13న హైదరాబాద్‌లో చేయూత పెన్షన్‌దారుల మహాగర్జన

- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



**భువనగిరి, జూలై 23 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుమంద కృష్ణ మాదిగ అన్నారు. భువనగిరి పట్టణంలోని ఏఆర్ గార్డెన్స్‌లో వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ "ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసీమ్,జిల్లా అధ్యక్షులు ధరణికొట నర్సింహ్మ,ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,కో ఇంచార్జీ పల్లెర్ల సుధాకర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య,వి ఎచ్ పీయస్ నాయకులు గిద్దె రాజేష్, సింగారం రమేష్, లోడి ధనుంజయ్య గౌడ్,సందేల శ్రీనివాస్ మాదిగ, బండారి శివశంకర్,రజిత, పద్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

- అత్యవసర విభాగంలో సిబ్బంది అందుబాటులో ఉండాలి
- సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జూలై 23 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని, వారు ఏ విభాగానికి వెళ్లాలో తెలియజేసే విధంగా సిబ్బంది చెప్పే విధంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నర్సింగ్ సూపరింటెండెంట్ రేణుక బాయికి తెలిపారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గల మాతా శిశు ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వివిధ విభాగాలకు సంబంధించిన గదులను పరిశీలించారు.రోజుకి ఎంత మంది గర్భిణీ స్త్రీలు వస్తున్నారు, వారిని రిజిస్టర్లో నమోదు చేస్తున్నారా లేదా పరిశీలించారు.ఆసుపత్రిలో పరిశు భ్రత పాటించాలని అన్నారు. గర్భిణీ స్త్రీతో పాటు వచ్చే అటెండెంటుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అమ్మ పాలన సహాయ కేంద్రం వద్ద గర్భిణీల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. మఠంపల్లి మండలానికి చెందిన బక్కపల్లి గ్రామవాసి బచ్చలకూర రూప మూడవ డెలివరీ కోసం ఆసుపత్రికి రావడం జరిగిందని, ఇక్కడ సిబ్బంది సేవలు చాలా బాగున్నాయని కలెక్టర్ కు వివరించారు.అనంతరం గర్భిణీల వార్డును పరిశీలించారు. అనంతరం ప్రధాన ఆసుపత్రిలోని అత్యవసర విభాగాన్ని పరిశీలించారు.ఈ విభాగంలోని సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు.క్రిటికల్ కేర్ యూనిట్ ను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీకాంత్, గైనకాలజీ హెచ్ఓడి పద్మజ, నర్సింగ్ సూపరింటెండెంట్ రేణుకబాయి,డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు



**మిర్యాలగూడ, జూలై 23 (జనం సాక్షి) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అర్థ రాత్రి బస ఉన్న ఆర్టీసీ బస్సుకు ఆకతాయిలు నిప్పుపెట్టిన ఘటన అర్ధరాత్రి జరిగగా ఘటనా స్థలాన్ని మిర్యాలగూడ రూరల్ పోలీసులు సందర్శించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మిర్యాలగూడ డిపోకు చెందిన టీఎస్ 05 జెడ్ 0047 నంబర్ గల బస్సును ప్రతి రోజు గ్రామంలోని బస్‌స్టాప్ సమీపంలో పార్కింగ్ చేస్తారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బస్సు వెనుకవైపు నుండి నిప్పంటించడంతో మంటలు చెలరేగాయి. అర్ధరాత్రి అవడంతో ఎవరూ గమనించలేదు అన్నారు మద్యం మత్తులో ఆకతాయిలు చేసిన పనిగా అనుమానిస్తున్నారు. గమనించిన స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో బస్సు వెనుక భాగం టైర్లతో సహా పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన కేసు నమోదు చేసుకొని ఈ సంఘటనకు కారణమైన ఆకతాయిల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు.

## ఆర్మూర్ రైలు రానుంది..



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, జూలై 23 (జనం సాక్షి) :** నిజామాబాద్‌లో రైల్వే సౌకర్యాలు విస్తరణకు సంబంధించి మరో ప్రాజెక్ట్ కి ముందడుగు పడింది. గత రెండేళ్లుగా ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు – ఆదిలాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ వేయాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని పలుమార్లు కోరిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు మంజూరు అయ్యిందని రైల్వే మంత్రి, ఎంపీ అర్వింద్ కి లేఖ రాసారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నారని, డీపీఆర్ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని మంత్రి లేఖలో పేర్కొన్నారు. కాగా తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, ఉత్తర తెలంగాణలో ముఖ్యమైన నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ఎంపీ అర్వింద్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. దీంతో ఆర్మూర్ కు నూతనంగా కొత్త రైల్వే లైన్ రానుండడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎరువుల విక్రయాలలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**మునుగోడు, జూలై 23 (జనం సాక్షి) :** ఎరువుల అమ్మకాలలో అక్రమాలకు పాల్పడినందుకుగాను మునుగోడు ఆగ్రో రైతు సేవా కేంద్రం-2 లైసెన్స్ ను తక్షణమే సస్పెండ్ చేయడమే కాకుండా,6 ఏ కేసు నమోదు చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రోజున రెవెన్యూ అదనపు కలెక్టర్ మునుగోడు లోని ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని - 2 ఆకస్మికంగా తనిఖీ చేసి గోదాంలోని ఎరువుల స్టాకును,అమ్మిన ఎరువుల బిల్లులు ఇతర దస్త్రాలు,నిలువ ఉన్న ఏరువుల వివరాలను పరిశీలించారు.అదనపు కలెక్టర్ ఆగ్రో సేవా కేంద్రం - 2 తనిఖీ సందర్భంగా 444 బస్తాల యూరియా రాగా,గోడౌన్ స్టాకుకు అమ్మిన స్టాకు కు సుమారు 150 బస్తాల వ్యత్యాసం వచ్చింది.ఈ వ్యత్యాసానికి గల కారణాలను అదనపు కలెక్టర్ విశ్లేషించగా ఆగ్రో రైతు సేవ కేంద్రం యజమాని వివరాలను సమర్పించలేకపోయారు. ఈ కార్యక్రమంలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,మునుగోడు ఇన్చార్జి ఎమ్మార్వో నేలపట్ల నరేష్,మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారిని పద్మజ ఉన్నారు.

# గార్లపల్లి బ్రిడ్జికి రూ. 17.8 కోట్ల నిదులు మంజూరు

- మంత్రి దామోదర్ కు సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సంగారెడ్డి, జులై 23 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని గార్లపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం మునిపల్లి మండల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఆందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహ చొరవతో గార్లపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.17.8 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారు. ఈ సందర్భంగా బుధవారం రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మునిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నరసింహ గౌడ్, రుద్ర కృష్ణ, విజయ్ కుమార్, అంజిరెడ్డి, వెంకట్ రాములు, రహీం, రేగోటి నరేష్, నారాయణ యాదవ్, సంగమేశ్వర్, వీరన్న, రసూల్ పటేల్ మంత్రిని శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు.



## సాధారణ ప్రసవాలను పెంచాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జూలై 23 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచేలా వైద్య అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ పిహెచ్ సి, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్సీ రిజిస్టర్, ఎనిమియా కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రసూతిల వివరాలు, వారికి అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు.ఫార్మసీ స్టోర్ నందు ఉన్న డ్రగ్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.1700 మంది హైపర్ టెన్షన్ కేసులు తమ పరిధిలో ఉన్నారని సిబ్బంది కలెక్టర్ కి వివరించారు.ట్రైబల్ బాలుర వసతి గృహంలో ఉన్న బియ్యం,వాటర్ టాప్స్ పరిశీలించారు.విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులు లైబ్రరీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలోకి వెళ్ళి హాజరు వివరాలు పరిశీలించారు. పిల్లలు రోజు వచ్చేలా చూడాలని,వచ్చిన పిల్లల పేర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు.గుడ్లు, బియ్యం, వంట సామాగ్రి పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ అమలుపర్చాలని సూచించారు. అనంతరం గవర్నమెంట్ స్కూల్ ను సందర్శించి 1,2వ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులచే ముచ్చటించారు.5వ తరగతి గదిలో జరుగుతున్న ఇంగ్లీష్ సబ్జెక్ట్ పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి చదివించారు.విద్యార్డులు మంచిగా చదవటంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి, ప్రాధమిక స్థాయి నుండే విద్యార్డులు తెలుగు,ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టార్ కరుణరాణి, నవ్య, వార్డెన్ కోటేష్, అంగన్వాడీ టీచర్ పద్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గాన్ని జిల్లా కలెక్టర్ దత్తత తీసుకోవాలి

- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చండూరు, జూలై 23 (జనం సాక్షి) :** మునుగోడు నియోజక వర్గాన్ని దత్తత తీసుకొని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి ప్రారంభమవుతున్నదని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల పై ప్రత్యేకంగా సమీక్షించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. గట్టుప్పల్ మండలంలో ఇంకా కొన్ని గ్రామాలను చేర్చాల్సి ఉందని, అదేవిధంగా మండలంలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, మౌలిక వసతులు లేవని వాటన్నిటిని పూర్తిచేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ప్రత్యేకించి మునుగోడు నియోజకవర్గంలో విద్య, వైద్యంపై ఎక్కువ దృష్టి పెట్టాలని, నియోజక వర్గంలో చిన్న చిన్న కారణాల వల్ల కొంతమంది పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని, అందువల్ల ఈ సమస్యలను పరిష్కరించాలని, ప్రత్యేకించి ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డులు రానివారు దరఖాస్తు చేసుకుంటే విచారణ చేసి మంజూరు చేస్తామని చెప్పారు.కాగా అంతకుముందు డీసీసీబీ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.




## చేర్యాలలో ఆకస్మికంగా తనిఖీలు చేసిన కలెక్టర్ హైమావతి

- ఆసుపత్రి పెండింగ్ పనులను పూర్తి చేయాలి ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల, జూలై 23 (జనంసాక్షి) :** చేర్యాలలో పలు ప్రభుత్వ కార్యాలయాలను సిద్దిపేట కలెక్టర్ హైమావతి బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి రిజిస్టర్ సరిగ్గా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆసుపత్రిలో రిజిస్టర్లను సక్రమంగా ఉపయోగించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ప్రభుత్వ దవఖానాతోపాటు పెండింగ్లో ఉన్న పనులన్నింటిని వెంటనే పూర్తి చేయించాలని కోరారు. ప్రభుత్వ దావకానకు అప్రోచ్ రోడ్స్ లేవని వెంటనే వాటిని పూర్తి చేయించాలని, నూతన భవనంలో అంతర్గత రోడ్లు సౌకర్యాలు పెండింగ్లో ఉన్నాయన్నారు పనులను సకాలంలో పూర్తి చేసి పాత భవనం నుంచి కొత్త భవనంలోకి దవాఖానాలను మార్చితే ప్రజలకు వసతిగా ఉంటుందన్నారు. స్పందించిన కలెక్టర్ అప్రోచ్ రోడ్‌లో పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యేకు తెలిపారు. పట్టణంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి అనంతరం గోడౌన్ లో ఎరువుల లభ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధిక, ఏవో యోగేశ్వర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానకాలం పంటలకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని ప్రస్తుతం ఈ షాపులో 640 బ్యాగులు మరి చేర్యాల మండలంలో 208 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు.తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల డిస్పోజల్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు దామోదర్, చేర్యాల తహశీల్దార్ దిలీప్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్ తదితరులు ఉన్నారు.



## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మధిర, జూలై 23 (జనం సాక్షి) :** మధిర మున్సిపాలిటీ పరిధితో పాటు మండలంలోని గ్రామాల్లో చెరువులు వాగులు కలిగిన గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. మండల పరిధిలోని సిద్దినేని గూడెం గ్రామంలో చెరువు సమీపంలో వరద నీరు చేరడం వల్ల సమస్య తలెత్తిందని, మాటూరు పేట, మాటూరు వంగవీడు, చిలుకూరు ప్రాంతాలను పర్యవేక్షించడం జరుగుతున్నదని అధికారులు వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో విపత్తు నిర్వహణ సంస్థ యంత్రాంగం సూచనలతో మధిర నియోజకవర్గ పరిధిలో గత అనుభవాలను పరిగణలోకి తీసుకొని అవసరమైన అన్ని ముందస్తు చర్యలను చేపడుతున్నట్లు నియోజకవర్గ పరిధిలోని మండల స్థాయి అధికారులు వెల్లడించడం గమనార్హం. బుధవారం కురిసే వర్షం అంచనాలకు అనుగుణంగా మధిర పట్టణంలో ఎంప్లాయిస్ కాలనీ హనుమాన్ కాలనీ ముస్లిం కాలనీ కేసీఆర్ కాలనీ ముంపు పరిస్థితులకు ప్రభావితం అయ్యే అవకాశం ఉన్నదని, ఇప్పటికే రిహాబిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, టౌన్ రూరల్ సిఐలు దోమల రమేష్, డి మధు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత



**మిర్యాలగూడ, జూలై 23 (జనం సాక్షి) :** ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల ను త్వరగా పరిష్కరించేందుకు నేటి నుంచి నూతన కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధికారులతో ప్రజా వాణి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నంత అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టూ టౌన్ సిఐ సోమ నరసయ్య, ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాస్ చారి, పంచాయతీరాజ్ డిఈ వెంకటేశ్వర్లు ఎమ్మార్వ సురేష్, ఎంఈఓ ఇరిగేషన్ డి ఈ అగ్రికల్చర్ ఏడిఈ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు




**ఖమ్మం, జూలై 23 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమం అమలుకు నిరంతర పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ మహాసభలో నిర్ణయించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పాలక వర్గాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు మధిరలోని పోటు ప్రసాద్ నగర్ లో జరిగిన సిపిఐ మహాసభ వివరాలను వెల్లడించారు. కార్యదర్శి, సహాయ కార్యదర్శితో పాటు పార్టీ కోశాధికారిగా కార్యాలయ కార్యదర్శి కె.శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. 314 గ్రామశాఖలకు ప్రాతినిథ్యం వహిస్తూ 621 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఇందులో 72 మంది మహిళా ప్రతినిధులు ఉన్నారని మొత్తం ప్రతినిధుల్లో 50 శాతానికి పైగా యువత ఉండటం కమ్యూనిస్టు ఉద్యమంలో యువత భాగస్వామ్యం పెరగడం శుభ సూచకమన్నారు. 91 మందితో కౌన్సిలును ఏకగ్రీవంగా ఎన్నుకుని పార్టీ ఐక్యతను దాటామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని భవిష్యత్తులో జర్నలిస్టులు జరిపే ఆందోళనకు పూర్తి మద్దతు నివ్వాలని మహాసభలో తీర్మానించడం జరిగిందని సురేష్ తెలిపారు. సిపిఐ శత వసంత సంబరాల ముగింపు సందర్భంగా ఐదు లక్షల మందితో జరుగుతున్న బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుంచి లక్ష మందిని సమీకరించాలనే లక్ష్యాన్ని తీసుకున్నట్లు సురేష్ తెలిపారు. సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి మాట్లాడుతూ మహాసభలో తీసుకున్న కార్యాచరణకు అనుగుణంగా కార్యక్రమాలు తీసుకుని క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల కమలాకర్, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.







## ఐకియా ఇండియా కొత్త సీఈవోగా ప్యాట్రిక్ ఆంటోనీ

**జనంసాక్షి:** హెూమ్ ఫర్నిషింగ్స్ దిగ్గజం ఐకియా ఇండియా కొత్త సీఈవోగా ప్యాట్రిక్ ఆంటోనీ నియమితులయ్యారు. ఆగస్టు నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుంది. కంట్రీ రిటైల్ మేనేజర్, చీఫ్ సస్టైనబిలిటీ మేనేజర్‌గా కూడా ఆయన వ్యవహరిస్తారని కంపెనీ తెలిపింది. ప్రస్తుత కంట్రీ రిటైల్ మేనేజర్, సీఎస్‌వో సుసాన్ పల్వరర్ రాజీనామా చేయడంతో ఆంటోనీ నియమి తులయ్యారు. ఐకియాలో సుసాన్ సుమారు 28 ఏళ్లు పనిచేశారు. అయిదేళ్ల పాటు డిప్యూటీ సీఈవోగా కూడా వ్యవహరించారు. 2018లో హైదరాబాద్‌లో తొలి స్టోర్ ప్రారంభించిన ఐకియా ప్రస్తుతం రెండో విడత విస్తరణపై దృష్టి పెడుతోంది.

## ముంబైలో అల్ట్రా లగ్జరీ ఇళ్ల జోరు



ముంబై నగరంలో లగ్జరీ ఇళ్లకు (రూ.10 కోట్లు, అంతకుమించిన బడ్జెట్‌లోనివి) డిమాండ్ బలంగా పెరుగుతోంది. ఇందుకు నిదర్శనంగా ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో అమ్మకాల విలువ క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 20 శాతం పెరిగి రూ.14,751 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో అమ్మకాల విలువ రూ.12,285 కోట్లుగా ఉండడం గమనార్హం.సంఖ్యా పరంగా చూస్తే అల్ట్రా లగ్జరీ ఇళ్ల విక్రయాలు 11 శాతం పెరిగి 692 యూనిట్లకు చేరాయి. ఈ వివరాలను ఇండియా సోథెబిస్ ఇంటర్నేషనల్ రియల్టీ (ఐఎస్ఐఆర్), సీఆర్ఈ మ్యాట్రిక్స్ సంయుక్త నివేదిక వెల్లడించింది. కొత్తగా నిర్మించిన ఇళ్లు, మెరుగైన వసతులతో ఉన్న వాటికి కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రైమరీ మార్కెట్లో (మొదటిసారి విక్రయించే కొత్త ఇళ్లు) ఇళ్ల అమ్మకాలు 422 యూనిట్ల నుంచి 501 యూనిట్లకు పెరిగాయి. సెకండరీ మార్కెట్లో విక్రయాలు (రీసేల్) 200 యూనిట్ల నుంచి 191కు తగ్గాయి. ప్రైమరీ మార్కెట్లో అల్ట్రా లగ్జరీ ఇళ్ల అమ్మకాల విలువ రూ.8,752 కోట్ల నుంచి రూ.11,008 కోట్లకు పెరిగింది. సెకండరీ మార్కెట్లో అమ్మకాల విలువ రూ.3,533 కోట్ల నుంచి రూ.3,743 కోట్లకు చేరింది. 'ముంబై లగ్జరీ ఇళ్ల మార్కెట్ కీలక తరుణంలో ఉంది.

# రయ్‌మన్న ఆటో షేర్లు

**• స్టాక్ మార్కెట్లు ర్యాలీ..**



**జనంసాక్షి:** ప్రపంచ మార్కెట్ల బలాన్ని ట్రాక్ చేస్తూ భారత స్టాక్ మార్కెట్లు బుధవారం సెషన్‌ను లాభాలతో ముగించా యి. దీనికి తోడు జూన్ త్రైమాసికం (క్యూ1 ఎఫ్‌వై26) ఫలితాలకు సంబంధించి కొనసాగుతున్న త్రైమాసిక రాబడుల సీజన్ మధ్య స్టాక్ స్పెసిఫిక్ యాక్షన్ కూడా సెంటిమెంట్‌కు దిశానిర్దేశం చేసింది.బీఎస్ఈ సెన్సెక్స్ 539.83 పాయింట్లు (0.66 శాతం) లాభంతో 82, 726.64 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 159 పాయింట్లు లేదా 0.63 శాతం లాభంతో 25,219.9 వద్ద సెషన్‌ను ముగించాయి. టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ టాప్ గెయినర్స్‌గా నిలవగా, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, బీఈఎల్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి.విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 0.34 శాతం లాభంతో, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఫ్లాట్ గా ముగిశాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఆటో 0.85 శాతం, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 0.76 శాతం, నిఫ్టీ మెటల్ 0.48 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ రియల్టీ 2.6 శాతం నష్టపోయింది.

## హైదరాబాద్ కంపెనీ.. రూ.1,000 కోట్ల పెట్టుబడులు




**జనంసాక్షి:** గ్లాస్ కంటైనర్ల తయారీ సంస్థ ఏజీఐ గ్రీన్‌ప్యాక్ సంస్థ కొత్తగా అల్యూమినియం క్యాన్ల విభాగంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం ఉత్తర్ ప్రదేశ్‌లో కొత్త ప్లాంటుపై రూ.1,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. రెండు దశలుగా ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ సీఎండీ సందీప్ సోమానీ తెలిపారు.ఇది తొలుత 95 కోట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో 2028 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో అందుబాటులోకి రాగలదని చెప్పారు. దీన్ని 2030 ఆర్థిక సంవత్సరం నాటికి 160 కోట్లకు పెంచుకోనున్నట్లు సందీప్ తెలిపారు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం గత క్యూ1తో పోలిస్తే 41%పెరిగి రూ. 63 కోట్ల నుంచి రూ. 89 కోట్లకు చేరింది.

**మెరిల్‌లో ఏడీఐఏ 200 మిలియన్ డాలర్ల పెట్టుబడులు**

అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ ఆథారిటీ(ఏడీఐఏ), భారత్‌కు చెందిన మెడికల్ డివైజెస్ తయారీ సంస్థ మైక్రో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్(మెరిల్)లో 200 మిలియన్ డాలర్ల(రూ.1,670 కోట్లు) పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పెట్టుబడితో మెరిల్‌లో ఏడీఐఏకు 3% వాటా లభించనుంది.తద్వారా మెరిల్ మార్కెట్ విలువ 6.6 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.56,859 కోట్లు)చేరుతుందని అంచనా. పెట్టుబడి నిధులను వ్యాపార విస్తరణ, పరిశోధన-అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కార్యకలాపాలకు వినియోగించుకుంటామని మెరిల్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ భట్ తెలిపారు. గుజరాత్‌లోని వాపి కేంద్రంగా పనిచేసే మెరిల్ సంస్థ... గుండె సంబంధిత పరికరాలు, సర్జికల్ రోబోటిక్స్, ఆర్థోపెడిక్ ఇంప్లాంట్లు వంటి వైద్య పరికరాలు తయారు చేస్తుంది.

## 'ఆర్‌బీఐ రేట్ల కోత మ్యాజిక్ బుల్లెట్ కాదు'

### ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్



ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు పెట్టుబడులను ఇతోధికం చేసే మ్యాజిక్ బుల్లెట్ కాబోదని మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు.ఆర్థిక వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడంతో ఇతర అంశాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుత తరుణంలో వడ్డీ రేట్లు అధికంగా లేవన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆర్‌బీఐ రేట్ల కోత ఫలితమిచ్చేందుకు సమయం పడుతుందన్నారు.ఆర్‌బీఐ ఈ ఏడాది ఇప్పటి వరకు ఒక శాతం మేర రెపో రేటును తగ్గించడం తెలిసిందే. ఈ రేట్ల తగ్గింపు అంతిమంగా కంపెనీల పెట్టుబడులు పెరిగేందుకు దారితీస్తుందా? అంటూ ఓ మీడియా సంస్థ ఆయన్ను ప్రశ్నించింది. 'కేవలం వడ్డీ రేట్లతోనే ఇది సాధ్యపడుతుందని నేను అనుకోవడం లేదు. ఒకటికి మించిన అంశాలు ఇందులో పనిచేస్తాయి. మరిన్ని రంగాల్లో పోటీని పెంచాలి. తమ సానుకూలతలను కాపాడుకునేందుకు వీలుగా పెట్టుబడులపై మరింతగా దృష్టి పెట్టే విధంగా పరిశ్రమలను ప్రోత్సహించాలి. మరిన్ని కార్పొరేట్ పెట్టుబడులు వస్తాయని నేను విశ్వసిస్తున్నాను'అని రాజన్ పేర్కొన్నారు. ప్రైవేటు పెట్టుబడులు 11 ఏళ్ల కనిష్టానికి పడిపోయినట్టు కేంద్ర ప్రభుత్వ గణంకాల ఆధారంగా తెలుస్తోంది.

**ప్రతి ద్రవ్యోల్బణం**

ద్రవ్యోల్బణం జూన్ నెలలో 2.1 శాతానికి దిగిరావడంతో ఆర్‌బీఐ మరిన్ని రేట్లను తగ్గించే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు రాజన్ నేరుగా బదులివ్వలేదు. ద్రవ్యోల్బణం పరంగా భారత్ సౌకర్యమైన స్థితిలో ఉన్నట్టు చెప్పారు. పారిశ్రామిక దేశాలపై అమెరికా టారిఫ్‌ల విధింపు.. అంతిమంగా ఆయా దేశాల్లోకి అమెరికా ఉత్పత్తుల ప్రవేశం ప్రతి ద్రవ్యోల్బణానికి (ధరల పతనానికి) దారితీస్తుందన్నారు. ఆర్‌బీఐ లక్ష్యంగా పెట్టుకున్న రిటైల్ ద్రవ్యోల్బణం కంటే ప్రధాన ద్రవ్యోల్బణం అధికంగా ఉన్నట్టు గుర్తు చేశారు.

## చందా కొచ్చర్‌పై ఆరోపణలు.. నిజం బట్టబయలు

**జనంసాక్షి:** వీడియోకాన్ గ్రూపునకు రూ.300 కోట్ల రుణాన్ని మంజూరు చేసినందుకు ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో, ఎండీ చందా కొచ్చర్ రూ.64 కోట్లు లంచం తీసుకున్నట్లు తేలింది.అప్పిలేట్ ట్రిబ్యునల్ జులై 3న ఇచ్చిన ఉత్తర్వుల్లో ఈ మేరకు ఇటీవల తీర్పు వెలువరించింది. వీడియోకాన్‌కు సంబంధించిన కంపెనీ ద్వారా చందా కొచ్చర్ భర్త దీపక్ కొచ్చర్ నుంచి ఈ డబ్బును తరలించినట్లు ట్రిబ్యునల్ తెలిపింది. ఈ చెల్లింపు క్విడ్ ప్రోకో(పరస్పర ప్రయోజనాలు) కేసు అని ట్రిబ్యునల్ పేర్కొంది. దాంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కేసుకు బలం చేకూరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) సెక్షన్ 50 కింద నమోదైన డాక్యుమెంటరీ సాక్ష్యాలు, వాంగ్మూలాలను ఈడీ అందించిందని, వీటిని చట్టపరంగా ఆమోదించినట్లు అప్పిలేట్ తెలిపింది. రుణ ఆమోదం కోసం ఐసీఐసీఐ బ్యాంక్ అంతర్గత నిబంధనలను ఉల్లంఘించించారని ఇవి స్పష్టంగా చూపుతున్నట్లు పేర్కొంది.వీడియోకాన్ గ్రూప్ కంపెనీ ఎస్ఈపీఎల్ నుంచి దీపక్ కొచ్చర్ నేతృత్వంలోని నూపవర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ఆర్‌పీఎల్)కు రూ.64 కోట్లు పంపినట్లు ట్రిబ్యునల్ వివరించింది. తర్వాతి రోజే వీడియోకాన్‌కు ఐసీఐసీఐ బ్యాంక్ రూ.300 కోట్ల రుణాన్ని మంజూరు చేసినట్లు తేలింది. ఎన్ఆర్‌పీఎల్ యాజమాన్య బాధ్యతలు మొదట వీడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ ధూత్ వద్ద ఉన్నట్లు చూపించినప్పటికీ, నిజమైన నియంత్రణ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన దీపక్ కొచ్చర్ వద్ద ఉందని ట్రిబ్యునల్ అభిప్రాయపడింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.80 | ₹ 4.82 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 93,800 (22 క్యారెట్లు) | ₹ 1,02,330 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,29,000

# డీఎన్ఏ మ్యాచ్ కాలేదు

**ఆ మృతదేహాలు మా వాళ్లవి కావు • ఎయిరిండియా ఘటనలో అనూహ్య పరిణామం**




**లండన్:** గత నెలలో జరిగిన భారత విమానయాన చరిత్రలో జరిగిన ఘోర ప్రమాదాల్లో ఒకటైన అహ్మదా బాద్ ఎయిరిండియా విమానం ప్రమాదంపై మరో వివా దం నెలకొంది. 'అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమా దంలో ఇద్దరు యూకే ప్రయాణికులు మృతి చెందారు.వ మృతదేహాల్ని గుర్తించేందుకు కుటుంబ సభ్యుల నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వైద్యులు డీఎన్ఏ నమోనాల్ని సేకరించారు. వాటి ఆధారంగా ఘటనా స్థలంలో లభ్య మైన రెండు మృతదేహాలు వారి కుటుంబ సభ్యులవే నంటూ యూకే కుటుంబసభ్యులకు అప్పగించారు.

**అసలు మృతదేహాలు ఎక్కడా?**

కానీ డీఎన్ఏ పరీక్షల్లో యూకే కుటుంబ సభ్యుల డీఎ న్ఏకు.. భారత్ వైద్యులు అప్పగించిన మృతదేహాలకు డీఎ న్ఏ వేరుగా ఉందని తెలిపారు. మరి యూకే మృతుల బం ధువులకు అప్పగించిన మృతదేహాలు ఎవరివి? అసలు మృతదేహాలు ఎక్కడ ఉన్నాయనేది ప్రశ్నార్థకంగా మారిం ది. ఇదే విషయంపై యూకే ప్రయాణికుల కుటుంబ సభ్యు లు భారత్‌తో న్యాయపోరాటం చేస్తున్నారు. మృతదేహాల మార్పుపై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారు. మృతదేహాల మార్పుపై బాధితుల తరుపు న్యాయవాది జేమ్స్ హీలీ మీడియాతో మాట్లాడారు. 'జూన్ 12న అహ్మ దాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమానం ఏఐ 171 విమానంలో 12,13 సీట్లలో మా క్లయింట్ (యూకే ప్రయాణికులు) ప్రయాణించారు. మృతదేహాల గుర్తింపు కోసం మృతుల కుటుంబ సభ్యుల నుంచి డీఎన్ఏ సేకరిం చారు. వాటి ఆధారంగా మృతదేహాల్ని గుర్తించారు. మాకు అప్పగించారు. మాకు అప్పగించిన మృతదేహాల్ని.. కుటుంబసభ్యుల డీఎన్ఏతో టెస్ట్ చేశాం. కానీ మాకు అప్పగించిన మృతదేహాల డీఎన్ఏకు, కుటుంబ సభ్యుల డీఎన్ఏకు మ్యాచ్ అవ్వడం లేదని వెల్లడించారు. అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. ఘటన సమయం లో విమానంలో 242 మంది ఉండగా.. ఒకే ఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 241 మంది మృతిచెందారు. ఇక, ఈ విమానం అహ్మదాబాద్ మేఘాణి నగర్‌లో బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అందులోని పలువురు మృతిచెందారు. మొత్తంగా ఈ దుర్ఘటనలో 260 మంది మృతి చెందగా వారిలో 19మంది ప్రమాద సమయంలో బీజే మెడికల్ కాలేజీలో ఉన్నవారివేనని అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి సూపరిటెండెంట్ రాకేష్ జోషి తెలిపారు.

# 'గీత'తో గతి తప్పిన ఉపగ్రహం



**జనంసాక్షి:** అరచేతి గీతల్లోనే అంతా ఉందంటారు.. గీత సరిగా లేకుంటే.. తలరాతే మారిపోతుందంటారు.. మనుషుల వరకూ ఓకే.. మరి ఇదే 'గీత' సిద్ధాంతం అంతరిక్ష నౌకలకు కూడా వర్తిస్తే.. త సరిగా లేక.. వాటి 'బతుకు' రాతే మారిపోతే.. సరి గ్గా 63 ఏళ్ల క్రితం జరిగింది ఇదే!! శుక్ర మహా'దిశ' సరిగా లేక...అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా.. భూమికి ఆవల ఉన్న గ్రహాలపై తన తొలి ప్రయోగాలు కొనసాగిస్తున్న సమయం అది.. వీనస్(శుక్రుడు)పై అధ్యయనానికి మెరైనర్-1ను సిద్ధం చేసింది. శుక్ర గ్రహం మీద ఉన్న వాతావరణం, అక్కడి అయస్కాంత క్షేత్రాలు, రేడియేషన్ తదితరాలపై సమాచారాన్ని తెలుసుకోవడానికి దీన్ని తయారుచేశారు. 1962, జూలై 22న దీన్ని ప్రయోగించారు. మొదట్లో అంతా సరిగానే నడిచింది. తర్వాత రాకెట్ ప్రయాణించాల్సిన దిశ మారింది. అదలాగే కొనసాగితే.. ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో నౌకలు అధికంగా తిరిగే ప్రదేశంలో పడే ప్రమాదం ఉంది. దీంతో రేంజ్ సేఫ్టీ ఆఫీసర్ దాన్ని ధ్వంసం చేయడానికి కమాండ్ ఇచ్చారు. ప్రయోగించిన 294 సెకన్ల తర్వాత మెరైనర్-1ను గాల్లోనే పేల్చేశారు.ఈ వైఫల్యానికి కారణంపై ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. చివరికి ఓ చిన్న గీత.. మొత్తం అంతరిక్ష నౌక అదృష్ట గీతనే మార్చేసిందని తేల్చారు. రాకెట్ దిశను నిర్దేశించే సాఫ్ట్‌వేర్‌లో ఓవర్‌బార్(పైన రాసే గీత) మిస్ చేయడం వల్ల ఇది జరిగిందని గుర్తించారు. ఒక ఈక్వేషన్‌లో రేడియస్‌కు ఖకు బదులు ఖవచ్చింది. అంతే.. రాకెట్ దిశ మారిపోయింది. దీని వల్ల నాసా ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకుంది.ఈ ప్రయోగం కోసం ఖర్చు పెట్టిన రూ.160 కోట్లు పోవడం సంగతి పక్కనపెడితే.. కోడింగ్ కావచ్చు.. మరేదైనా కావచ్చు.. ఉపగ్రహ ప్రయోగాల్లో చేసే చిన్నపాటి తప్పులు మొత్తం మిషన్ వైఫల్యానికి ఎలా దారి తీస్తాయన్నది తెలుసుకుంది. అయితే, మెరైనర్-1 వైఫల్యం భవిష్యత్ ప్రయోగాలకు బాగా పనికివచ్చింది. తదుపరి మిషన్లన్నిటిలోనూ ప్రతి అంశాన్ని ఒకటికి రెండుసార్లు చెక్ చేయడం అన్నది పరిపాటిగా మారింది.

## ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై జాత్యహంకార దాడి..!

సిడ్నీ(జనంసాక్షి):ఆస్ట్రేలియాలో ఓ భారతీయ విద్యార్థిపై కొం దరు దుండగులు దాడికి పాల్పడ్డారు. దీంతో తీవ్ర గాయా లపాలైన ఆ విద్యార్థి ఆస్పత్రిలో చేరాడు.అసలేం జరిగిం దంటే..ఈనెల 19న అడిలైడ్‌లో జరిగిన ఈ ఘటన ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. భారత్‌కు చెందిన చరణ్‌ప్రీత్ సింగ్ తన భార్యతో కలిసి బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో తమ కారును ఓ పక్కన పార్క్ చేసి నడుస్తుండగా.. ఐదుగురు దుండగులు వేరే వాహనంలో అక్కడికి వచ్చి చరణ్‌పై భౌతిక దాడికి దిగారు. పదునైన వస్తువులతో కొడుతూ.. అతన్ని దూషించారు. ఈ ఘటనలో చరణ్ ముఖం, వెనక భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని స్థానికులు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఎవరో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. కారు పార్కింగ్ కారణంగానే వివాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఆస్పత్రిలో చరణ్ మాట్లాడుతూ.. ఈ దాడి తనను కలచి వేసిందన్నారు. ఇలాంటివి జరిగినప్పుడు భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలనిపిస్తుందన్నారు. ఇక, దాడికి పాల్పడిన దుండగుల్లో 20 ఏళ్ల వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.


## ఏడుగురు పీటీఐ నేతలకు పదేళ్ల జైలు

### ఇమ్రాన్ ఖాన్‌కు కోలుకోలేని దెబ్బ..




ఇస్లామాబాద్: పాక్ న్యాయస్థానం నుంచి పాకిస్తాన్ తెహ్రీక్ ఈ ఇన్సాఫ్(పీటీఐ) చీఫ్ ఇమ్రాన్‌కు కోలుకోలేని దెబ్బ పడింది. దేశంలో గతంలో జరిగిన అల్లర్ల కేసుల్లో ఏడుగురు పీటీఐ నేతలకు పదేళ్ల జైలు శిక్ష విధించారు.2023, మే 9న పీటీఐ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ అరెస్టు దరిమిలా దేశంలోని సైనిక స్థావరాలు, ప్రభుత్వ యాజమాన్యంలోని భవనాలపై పీటీఐ నేతలు దాడులకు తెగబడ్డారు. ఈ నేపథ్యంలో పలువురు నేతలతో పాటు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ అల్లర్ల కేసులో లాహెూర్‌లోని ఉగ్రవాద నిరోధక కోర్టు (ఏటీసీ) తాజాగా పీటీఐకి చెందిన ఏడుగురు సీనియర్ నేతలకు పదేళ్ల జైలుశిక్ష విధించింది. కోర్టు వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం జైలు శిక్ష పడిన నేతలలో సెనేటర్ ఎజాజ్ చౌదరి (పార్టీ సీనియర్ మహిళా నేత) సర్ఫరాజ్ చీమా (పంజాబ్ మాజీ గవర్నర్), డాక్టర్ యాస్మిన్ రషీద్ (పంజాబ్ మాజీ ఆరోగ్య మంత్రి) , మెహమూదూర్ రషీద్ (మాజీ మంత్రి) న్యాయవాది అజీమ్ పహత్ (పార్టీ న్యాయ సలహాదారు) ఉన్నారు. మరో ఇద్దరు నేతలు కూడా శిక్ష పడినవారిలో ఉన్నారు. అయితే పలు మీడియా నివేదికలు ఐదుగురి పేర్లను హైలైట్ చేశాయి. ఈ కేసులో పీటీఐ వైస్ చైర్మన్, మాజీ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషిని కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.మరో కేసులో పంజాబ్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత మాలిక్ అహ్మద్ ఖాన్ భచర్, పీటీఐ పార్లమెంటేరియన్ అహ్మద్ చట్టా, మాజీ శాసనసభ్యుడు బిలాల్ ఎజాజ్‌లకు పదేళ్ల జైలు శిక్ష విధించారు. నాడు జరిగిన అల్లర్ల తర్వాత పోలీసులు వేలాది మంది నిరసనకారులను అరెస్ట్ చేశారు. ఇమ్రాన్‌ఖాన్ 2023, ఆగస్టు నుండి జైలు శిక్ష అనుభవిస్తున్నారు. పీటీఐ నేతలకు విధించిన శిక్షను ఫెడరల్ ప్రభుత్వం స్వాగతించింది. దీనిని సానుకూల చర్యగా అభివర్ణించింది.

## నిర్బంధ కేంద్రాల్లో మహిళలకు ఘోర అవమానం



**వాషింగ్టన్ డీసీ:** అమెరికాలోని నిర్బంధ కేంద్రాల్లో(డిటెన్షన్ సెంటర్లు)మహిళకు ఘోర అవమానకర పరిస్థితులు ఎదుర వుతున్నాయి. మయామి పశ్చిమ ప్రాంతంలోని క్రోమ్ నార్త్ సర్వీస్ ప్రాసెసింగ్ సెంటర్‌లో మహిళా ఖైదీలు.. పురుష ఖైదీల ఎదుట టాయిలెట్లను ఉపయోగించవలసిన దుస్థితి ఏర్పడింది .'యూ ఫీల్ లైక్ యువర్ లైఫ్ ఈజ్ ఓవర్' పేరుతో వెలువడిన ఒక నివేదికలో అమెరికాలోని ఫ్లోరిడాలో గల మూడు ఇ మ్మిగ్రేషన్ సెంటర్లలో తగిన ఇమ్మిగ్రేషన్ పత్రాలు లేని వలసదా రులు ఘోర అవమానకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 2025 మొదటి నుంచి ఈ విధమైన దుస్థితి మరింతగా పెరిగిందని నివేదికలో వెల్లడించారు. సంకెళ్ళు వేయడం, అరకొర ఆహారం అందించడం, పరిశుభ్రంగా లేని ప్రాంతంలో ఉంచడం, వైద్య సంరక్షణలో ఆలస్యం చేయడం మొదలైనవి వీటిలో ఉన్నాయని తెలియజేశారు. ఇటువంటి పరి స్థితుల్లో ఒక ఖైదీ మరిణించారని కూడా దానిలో పేర్కొ న్నారు. అక్రమ వలసదారులను సంకెళ్లతో బంధించి, వారి చేతులు వె నుకకు కట్టి, కుక్కల మాదిరిగా స్టైరోఫోమ్ ప్లేట్లలోని ఆహారాన్ని మోకరిల్లి తినాలంటూ అధికారులు బలవంతం చేశారని ఆ నివేదిక పేర్కొంది. పదుల సంఖ్యలో పురుషులను గంటల తరబడి సెల్‌లలో బంధించారని, సాయంత్రం 7 గంటల వరకు ఆహారం పెట్టలేదని నివేదిక తెలిపింది. తాము జంతువుల మాదిరిగా ఆహారం తినవలసి వచ్చిందని పెడ్రో అనే ఖైదీ తెలి పాడు. ఈ ఘటన మయామి ఇమ్మిగ్రేషన్ జైలులో చోటుచేసు కుంది. పశ్చిమ మయామిలోని క్రోమ్ నార్త్ సర్వీస్ ప్రాసెసింగ్ సెంటర్‌లో పురుష ఖైదీల ముందు మహిళా ఖైదీలు టాయిల ెట్‌లను ఉపయోగించవలసిన దుర్భర పరిస్థితిని అధికారులు కల్పించారని నివేదిక పేర్కొంది. పోంపానో బీచ్‌లోని బ్రోవార్డ్ పరివర్తన కేంద్రంలో 44 ఏళ్ల హైతీ మహిళ మేరీ ఏంజ్ బ్లేజ్ ఇటువంటి దుర్భర పరిస్థితుల్లోనే మృతిచెం దింది. ఎవర్‌గ్లే డ్స్‌లోని అలిగేటర్ అల్కాట్రాజ్ జైలులో సౌకర్యా లు లేనప్పటికీ సరైన పత్రాలు లేని ఐదువేల మంది వలసదా రులను ఉంచి, ఇబ్బందుకు గురిచేసినట్లు నివేదికలో పేర్కొన్నారు.




## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి ఆమోదం..

### యూకే పర్యటనలో ప్రధాని మోదీ సంతకం

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ తన లండన్ పర్యటనలో జూలై 24న సంతకం చేయనున్న భారత్- యూకేల స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంగా ఇది నిలవనుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. భారత్-యూకేల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం కోసం జరిపిన చర్చలు ముగిసినట్లు ఇరు దేశాలు మే 6న ప్రకటించాయి.ప్రధాని మోదీ చేపట్టే యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవుల నాలుగు రోజుల పర్యటన బుధవారం(జూలై 23)ప్రారంభంకానుంది. ఈ పర్యటనలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ప్రధాన మంత్రి వెంట ఉండనున్నారు. కాగా 2030 నాటికి ఈ రెం డు ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్ల కు రెట్టింపు చేసేదిగా ఈ ఒప్పందం ఉంది. తోలు, పాదర క్షలు, దుస్తులు వంటి శ్రమతో కూడిన ఉత్పత్తుల ఎగుమతిపై పన్నులను తొలగించాలని, బ్రిటన్ నుండి విస్కీ, కార్ల దిగుమతులను చౌకగా మార్చాలని ఈ వాణిజ్య ఒప్పందం ప్రతిపాదించింది.భారత్-యూకేల ఈ ఒప్పందంలో వస్తువులు, సేవలు, ఆవిష్కరణ, మేధో సంపత్తి హక్కులు తదితర అంశాల ప్రస్తావన ఉంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాల వాణిజ్య మంత్రులు సంతకం చేయనున్నారు. అనంతరం దీనిని అమలు చేసేందుకు బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించాల్సి ఉంటుంది. మరోవైపు సామాజిక భద్రతా ఒప్పందంపై రెండు దేశాలు చర్చలు జరిపాయి. కాగా ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం (బిట్)పై చర్చలు కొనసాగుతున్నాయి. 2024-25లో యూకేకి భారతదేశ ఎగుమతులు 12.6 శాతం పెరిగాయి.





# దేవునిపల్లి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనం సాక్షి) :** బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి నందు ఆకస్మిక తనకి నిర్వహించారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి నందు వైద్యాధికారి మరియు డిప్యూటీ డిఎం హెచ్ఓ దోమకొండ హాజరు లేనందున వారికి శోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం వ్యాధులు అధికంగా ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు, ఆస్పత్రిని ఎల్లప్పు డూ పరిశుభ్రంగా ఉంచి వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు అన్న ఏమైనా వైద్యసేవలు అందించాలని అన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల కృషి అభినందనీయం

**బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో**

**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :** ఆర్టీసీ ఉద్యోగుల సమిష్టి కృషితోనే మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతుందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో స్పష్టం చేశారు. బుధవారం బోధన్ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలను రవాణా చేసిన సందర్భంను పురస్కరించుకొని మహాలక్ష్మి పథకం సంబరాలను బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బోధన్ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలకు మెరుగైన సౌకర్యా న్ని అందించేందుకు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం కల్పించడం అభినందనీయమన్నారు. మహిళలు తమ గమ్య స్థానాలకు చేరేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుండైనా ఉచితంగా వెళ్లిరావడం ప్రభుత్వంపై భారం పడినప్పటికీ మహిళల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బోధన్ డిపో మేనేజర్ మాట్లాడుతూ, బోధన్ డిపో పరిధిలో ఇప్పటివరకు కోటి 55 లక్షల 82వేల మహిళా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేయడం జరిగిందన్నారు. తద్వారా సంస్థకు 58 లక్షల



28 వేల 97 రూపాయలను ఆదాయం సమకూరందని, ఇట్టి మహాలక్ష్మి స్కీం ఉద్యోగుల కృషితోనే సాధ్యమైందని ఉద్యోగులను బోధన్ డిపో మేనేజర్ ప్రశంసించారు. అలాగే మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బోధన్ డిపో మేనేజర్ బి. విశ్వనాథ్, ఆదర్శ మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మాసింగ్, స్వప్న, ట్రాఫిక్ సిఐ బన్సీలాల్, ఎస్టీఐ లక్ష్మణ్, టీఐ2 సృజన, ఏడీసీ బి.ఎ. రాణి మహిళా ప్రయాణికులు మరియు వెల్ఫేర్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి మహర్దశ : ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో (జులై 23) జనం సాక్షి :** మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జగిత్యాల డిపో వారి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు 6680కోట్ల ప్రయాణ ఛార్జీలు అదా చేసుకున్న సందర్భంగా కొత్త బస్టాండ్ లో ఘనంగా నిర్వహించిన సంబురాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్కు దక్కుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగిం చుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తు న్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీ కి మహర్దశ వచ్చిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి మంచి పేరు లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్లో మహిళామణులకు శుభా కాంక్షలు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉత్తమ ప్రయాణి కులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఎం కల్పన, హైర్ బస్ అసోసియేషన్ సభ్యులు, అర్టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రణాళికాబద్ధంగా సర్వే నిర్వహించాలి

- ఎరువుల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని, (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,జడ్పిహెచ్ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, పీహెచ్సి సబ్ సెంటర్, కమన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల భవితా కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ మండలంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాల, గ్రంథాలయాలను ప్రారంభించారు. ఐ.ఎఫ్.పి.బీ. ప్యానెల్స్ ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించిన ఎక్కువ సమాచారా న్ని తెలుసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకంగా ఉంటుందని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. గణిత ప్రయోగశాల వివిధ పరికరాల పనితీరును తెలుసుకొని గణిత ఉపాధ్యాయుని కలెక్టర్ ప్రశంసించారు. గ్రంథాలయం లోని పేద పుస్తకాలను గమనించి ఆధునికరణ కోసం లేటెస్ట్ బుక్స్ అందిస్తామని తెలిపారు. పేరపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. సకాలంలో పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
కమాన్ పూర్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా





ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రొంపికుంట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు న్యాయమైన ఆహారాన్ని అందించాలని, ప్రతి విద్యార్థికి రీడింగ్ విత్ మీనింగ్ రావాలని సూచించారు. రొంపికుంట గ్రామంలో 208 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా, 55 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, 153 ఇండ్లు పెండింగ్ ఉన్నాయని, శ్రావణమాసంలో మంచి ముహూర్తాలు ఉన్నందున లబ్ధిదారులు ఇం టి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని, (పీ.ఎం.ఏ.వై.జి) యాప్ లో ఇందిరమ్మ లబ్ది దారులను త్వరగా నమోదు చేయాలని ఎంపిడిఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఫీవర్ సర్వే ఎలా జరుగుతుంది, బరువు, ఎత్తు తక్కువ పిల్లలు ఎంతమంది ఉన్నారు వంటి వివరాల ను పేరపల్లి పల్లె దవాఖానాలో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. కమాన్ పూర్ పి.హెచ్.సి సందర్శించిన కలెక్టర్ అసంక్రమిత వ్యాధుల పై మండలంలో ప్రణాళిక ప్రకారం సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. టీబీ కేసులకు సంబంధించి మరోసారి సమగ్ర కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. పిహెచ్సి లో ఔట్ పేషెంట్ సేవలు పెంచాలని అన్నారు. తేలు ,పాములు కుడితే, కుక్కలు, కోతులు కరిస్తే అందించాల్సిన మందుల స్టాక్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలిం చిన కలెక్టర్ ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మంథని డాక్టర్ రవి సింగ్, కమాన్ పూర్ ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి అల్వాల మారుతి, పంచాయతీరాజ్ ఏఈ జగదీష్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డిఈ. దస్తగిరి, ఎంఎల్ హెచ్పి డాక్టర్ సంగీత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**హన్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**వేములవాడ (గ్రామీణం, జూలై 23(జనంసాక్షి):** విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు. వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజి పేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగా లను పరిశీలించి, వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంత మంది వైద్య సేవల కోసం వస్తున్నారని, ఎంత మందికి డయాగ్నోస్టిక్ సేవలు అందిస్తు న్నారనే వివరాలను ఆరా తీశారు. వైద్య పరీక్షల కోసం ఎన్ని శాంపిల్స్ను టీ హబ్కు పంపిస్తు న్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ ఖచ్చితంగా ఆరోగ్య కేంద్రంలోనే అందుబాటులో ఉండి, పేషెంట్లకు వైద్య సేవలు అందించాలని సూచించారు.

**యూరియా అందుబాటులో ఉంచాలి**

హన్మాజీపేట గ్రామంలోని మహర్షి ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న ఎరువులు, పురుగు మందులు, విత్తనాల వివరాలను ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం యూరియా అందుబాటులో ఉంచేలా చూడాలని, స్టాక్ అయిపోయిన వెంటనే తెప్పించాలని సూచించారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనం సాక్షి)** పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రం లోని యోగ భవన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సి పల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా వ్యవసా య అధికారి మోహన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన రెడ్డి పెట్ తాండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గంగావత్ సందీప్, స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగ పరిషత్ అధ్యక్షులు గు రూజీ రామ్ రెడ్డి, కార్యదర్శి రఘుకుమార్, సురేందర్, వెంకటేశం, సిద్దా గౌడ్, ఎల్లయ్య, రాజు, హిమబిందు, శ్రీలత, పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. మహిళలకు అసలైన గౌరవం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వారికి అసలైన గౌరవాన్ని అందించినట్లు అని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి, 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విద్యార్థులు, చిరు ఉద్యోగులు, కూలీలు, పట్టణంలో పాలు, కూరగాయలు అమ్ముకునే మహిళలకు ఆర్థిక వెసులుబాటును కల్పించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ ఖర్చులను ఆదా చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. కరీంనగర్ రీజియన్లో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల 83 లక్షల ప్రయాణాలు జరిగాయని, దీని ద్వారా 201.82 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు.
పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీకి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. బస్టాండ్లలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర సేవలు అందిస్తున్నామని చెప్పారు. అనంత



రం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేశారు. బస్టాండ్లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ బస్సులో బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ప్రయాణించా రు. ఆర్టీసీ కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు మాట్లాడుతూ, కరీంనగర్ రీజియన్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు 244 బస్సులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి, పి. మల్లేశం, డిపో మేనేజర్ విజయ మాధురి, పిఓ సత్యనారాయణ, ఏవో శంకరయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయం : కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనం సాక్షి) :** చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం స్ఫూర్తిదాయక మని అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో తలసేమి యా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను బుధవారం కలెక్టరేట్లో కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్ లు కలిసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,000 మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని కామారెడ్డి జిల్లాలో 100 పైగా చిన్నారులు ఈ వ్యాధితో ఉన్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహించి దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కినందు కు జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగిందని, అన్నారు. భవిష్యత్తులో తల



సేమియా చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన కామారెడ్డి రక్తదాతల సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,వెంకటరమణ,డాక్టర్ పట్ల అనిల్ కుమార్ లను అభినందించడం జరిగింది. ఈ విజయానికి రక్తదాతలకు, మీడియా ప్రతినిధులకు, సహకరించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.





# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చందుర్తి (జనం సాక్షి):** ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల అభ్యున్నతి కి ప్రత్యేక కృషి చేస్తుందని,మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండలం లోని నర్సింగాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా శు భోదయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువులు,విత్తనాల దుకాణాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించి తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారన్నా రు. ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీత వేయడం జరుగు తుందని తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుకు కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. నర్సింగాపూర్ గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించారని దానితోపాటు నియోజకవర్గ పరిధిలో 10 సబ్ స్టేషన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 84 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు. 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల ప్రయాణాలు జరిగాయని తద్వారా 6680 మేర కొట్లుమహిళలు అదా అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమా ర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ అస్పత్రులపై నమ్మకం కలిగేలా పనితనం ఉండాలి

**జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 23 (జనం సాక్షి) :** ప్రభుత్వ అస్పత్రులపై ప్రజలకు నమ్మకం పోయిందని, వైద్యారోగ్య శాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించా రు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్సీల పనితీరును వైద్యాధికారులతో సమీక్షించారు. ఆయా కార్యక్రమాల అమలు తీరు, సాధించిన పురోగతిపై సమీక్ష జరిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని కలెక్టర్ సూచించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విరివిరిగా నిర్వహించాలని, పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరపాల న్నారు. వారికి ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాల ని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియం త్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి సోకితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నా రు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాలలో విద్యార్థులకు క్రమం



తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్కానింగ్ సెంటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగకుండా నిఘా ఉంచాలని, ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. మాతా శిశు మరణాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని చిన్నారులకు నిర్ణీత వ్యాక్సిన్ లు ఇచ్చేలా చూడాలన్నారు. అలాగే, గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి తగు వైద్య సేవలు అందిస్తూ సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, వైద్యారోగ్య శాఖ అదనపు డైరెక్టర్ అమర్ సింగ్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్ ఆంక్షలు



2028లో అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో జరగనున్న సమ్మర్ ఒలింపిక్స్ కోసం అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ కొత్త నిబంధనలను ప్రకటించింది. మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్ మహిళల పాల్గొనడంపై ఆంక్షలు విధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కొత్త విధానాన్ని USOPC వెబ్‌సైట్‌లో సోమవారం ప్రకటించారు, జాతీయ క్రీడా సంఘాలకు లేఖ ద్వారా తెలియ జేశారు. ట్రంప్ ఫిబ్రవరిలో సంతకం చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్, మహిళల క్రీడల్లో పురుషులను దూరంగా ఉంచాలని, ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లను అనుమతించే సంస్థలకు నిధులను రద్దు చేస్తామని హెచ్చరిస్తుంది. దీని ఆధారంగా USOPC తన విధానాన్ని సవరించింది, ఈ మార్పులను అథ్లెట్ సేఫ్టీ పాలసీలో వివరించారు. USOPC సీఈఓ సారా హిర్ష్‌ల్యాండ్, అధ్యక్షుడు జీన్ సైక్స్ జాతీయ క్రీడా సంఘాలకు రాసిన లేఖలో ఫెడరల్ నిబంధనలను పాటించే బాధ్యత తమపై ఉందని, మహిళలకు న్యాయమైన, సురక్షితమైన పోటీ వాతావరణాన్ని నిర్ధారించడం ఈ విధానం లక్ష్యమని తెలిపారు. USA స్విమ్మింగ్ ఈ మార్పుల గురించి తెలుసుకుని, దానికి అనుగుణంగా చర్యలు చర్చిస్తున్నట్లు పేర్కొంది. USA ఫెన్సింగ్ ఆగస్టు 1 నుంచి కొత్త విధానాన్ని అమలు చేయనుంది, దీని ప్రకారం మహిళల పోటీల్లో స్త్రీ లింగం కలిగిన అథ్లెట్లు మాత్రమే పాల్గొనవచ్చు. అయితే, పురుషుల పోటీల్లో ట్రాన్స్‌జెండర్ మహిళలు, ట్రాన్స్‌జెండర్ పురుషులు, నాన్-బైనరీ, ఇంటర్ సెక్స్, సిస్‌జెండర్ పురుష అథ్లెట్లకు అవకాశం ఉంటుంది. ఈ నిర్ణయంపై నేషనల్ విమెన్స్ లా సెంటర్ తీవ్ర విమర్శలు చేసింది. ఈ సంస్థ అధ్యక్షురాలు ఫాతిమా గాస్ గ్రేవ్స్, USOPC రాజకీయ ఒత్తిళ్లకు లొంగి అథ్లెట్ల అవసరాలను త్యాగం చేస్తోందని ఆరోపించారు. ఈ నిబంధనలు ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని వివక్షను ప్రోత్సహిస్తాయని విమర్శకులు అంటున్నారు. అమెరికాలో 24 రాష్ట్రాలు ట్రాన్స్‌జెండర్ మహిళలు, బాలికలను కొన్ని క్రీడల్లో పాల్గొనకుండా నిషేధించే చట్టాలను ఆమోదించాయి. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (IOC) కొత్త అధ్యక్షురాలు కిర్స్టీ కోవెంట్రీ మహిళల విభాగాన్ని రక్షించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. IOC వివిధ క్రీడా సమాఖ్యలకు తమ సొంత నిబంధనలను నిర్ణయించే స్వేచ్ఛను ఇస్తోంది. స్విమ్మింగ్, సైక్లింగ్, ట్రాక్ అండ్ ఫీల్డ్ వంటి క్రీడలు ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లపై కఠిన నిబంధనలను అమలు చేశాయి. ఫుట్‌బాల్ సమాఖ్య మహిళల అర్హత నిబంధనలను సమీక్షిస్తోంది, టెస్టోస్టెరాన్ స్థాయిలపై పరిమితులు విధించే అవకాశం ఉంది. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో IOC తన విధానాలను పూర్తిగా మార్చాలని కోరుకుంటోంది. ఈ నిబంధనలు స్థానిక క్రీడా క్లబ్‌ల నుంచి జాతీయ స్థాయి వరకు ప్రభావం చూపించవచ్చు. ట్రాన్స్‌జెండర్ అథ్లెట్ల హక్కులు, క్రీడల్లో న్యాయం గురించి చర్చ కొనసాగుతోంది, ఈ నిర్ణయం క్రీడా ప్రపంచంలో మరిన్ని మార్పులకు దారితీసే అవకాశం ఉంది.



# అన్షుల్ అరంగేట్రం

టీమిండియా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర సృష్టించాడు. 35 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు. అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో అన్షుల్ కంబోజ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. భారత్ తరఫున టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన 318వ ఆటగాడిగా నిలిచాడు. భారత పేసర్లు ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాలతో జట్టుకు దూరమవడంతో అన్షుల్ కంబోజ్‌కు ఈ అవకాశం దక్కింది. ఆకాష్ దీప్ తరహా బౌలింగ్ శైలితో ప్రసిధ్ కృష్ణను కాదని టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ యువ పేసర్‌కు అవకాశం కల్పించింది. దీంతో అనిల్ కుంబ్లే సరసన నిలిచాడు. 1990లో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో అనిల్ కుంబ్లే టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అన్షుల్ కంబోజ్ ఈ మైదానంలో తొలి మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మైదానంలో అరంగేట్రం చేసిన 11వ ఆటగాడిగా, 51 ఏళ్ల తర్వాత ఈ ఘనత సాధించిన తొలి భారత పేసర్‌గా రికార్డు సృష్టించాడు. 1974లో మదన్ లాల్ ఇదే మైదానంలో టెస్ట్ అరంగేట్రం చేశాడు. హర్యానాకు చెందిన అన్షుల్ కంబోజ్ గత సీజన్ రంజీ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీ క్రికెట్‌లో అతని రికార్డులు ఆకట్టుకుంటాయి. 2023-24 విజయ్ హజారే ట్రోఫీలో హర్యానా విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు.

10 మ్యాచ్‌ల్లో 3.58 ఎకానమీతో 17 వికెట్లు పడగొట్టాడు. 30 టీ20 మ్యాచ్‌ల్లో 19.85 సగటుతో 28 వికెట్లు, 25 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 20.20 సగటుతో 40 వికెట్లు, 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 22.89 సగటుతో 79 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ ఏ తరఫున రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లతో పాటు హాఫ్ సెంచరీ సాధించాడు. బ్యాటింగ్ సామర్థ్యం అతని అదనపు బలం. దీంతో టీమిండియా మేనేజ్‌మెంట్ అతనికి అవకాశం కల్పించింది.

## జాతీయ క్రీడా పాలన బిల్లు పరిధిలోకి బీసీసీఐ!

ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలిఇకపై జాతీయ క్రీడా పాలన బిల్లు, 2025 పరిధిలోకి రానుంది. బుధవారం పార్లమెంటులో కేంద్ర సర్కారు జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టనుంది. బీసీసీఐ ప్రభుత్వ నిధులపై ఆధారపడనప్పటికీ జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరనున్న నేపథ్యంలో, ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డులో పారదర్శకత, అథ్లెట్-కేంద్రీకృత సంస్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుంది.ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ బీసీసీఐ "జాతీయ క్రీడా సమాఖ్య"గా గుర్తింపు పొందుతుంది. దీనితో ఇది ఇతర గుర్తింపు పొందిన సమాఖ్యల వలె అదే నియమాలు, పాలనా ప్రమాణాలు, వివాద పరిష్కార యంత్రాంగాలకు లోబడి ఉంటుంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత బీసీసీఐతో సహా అన్ని దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి. వివాదాలు తలెత్తిన సమయంలో బీసీసీఐ జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోకి వస్తుంది. బీసీసీఐతో సహా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల ఎన్నికల నుంచి ఎంపికల వరకు వివాద పరిష్కార సంస్థగా ట్రైబ్యునల్ పని చేస్తుంది.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

**-నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 23 (జనం సాక్షి) :** మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 5.54 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 230 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఒక్క నిజామాబాద్ రీజియన్ పరిధిలోనే కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న, ఆర్మూర్ డిపో మేనేజర్ రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా, ప్రయాణికులు పాల్గొన్నారు.



## లింగ నిర్ధారణ చేసిన వారిపై.. పీసీపీఎన్డీటీ యాక్ట్

**జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరిక**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 23 (జనం సాక్షి) :** జిల్లాలోని ఆయా ప్రాంతాలలో కొనసాగుతున్న స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేసిన వారిపై పీసీపీఎన్డీటీ యాక్ట్ అమలు చేస్తామని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ విషయంపై అయన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తూ, చట్టాన్ని ఉల్లంఘించే సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (PC PNDT Act 1994 and rules 1996)పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి సెంటర్ల అనుమతులు రద్దు చేయాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలను ప్రోత్సహించిన వారికి, అందుకు సహకరించిన వారికి కూడా చట్ట ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యల నివారణ కోసం ఉద్దేశించిన చట్టాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటీ బచావో బేటి పడావో పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ, మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో, ఐకెపి, మెప్మా, డీఆర్డీఏ సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్, లీగల్ సెల్ ప్రతినిధి జి.రవిప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్న జైస్వాల్

టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం మాంచెస్టర్ వేదికగా ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో అప్పర్ కట్‌తో ఔరా అనిపించాడు. తొలి సెషన్ ఆటలో ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్‌ను తనదైన అప్పర్ కట్‌తో బౌండరీ తరలించాడు. ఈ షాట్‌కు జోఫ్రా ఆర్చర్‌తో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లు వావ్.. అంటూ నోరెళ్లబెట్టారు. మూడో టెస్ట్‌లో ఆర్చర్ బౌలింగ్‌లోనే (13, 0) ఔటైన జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో మాత్రం ఆ తప్పిదాలను రిపీట్ చేయలేదు.భారత తొలి ఇన్నింగ్స్ 24వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.

## కానిస్టేబుల్ ఖలీల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

- తన భార్యతో కలిసి తనను చంపాలని కుట్ర చేస్తున్నారని ఓ మహిళ భర్త ఆరోపణ
- ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ ఖలీల్ పేరు
- ఖలీల్ ను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



**నల్గొండ బ్యూరో, జనంసాక్షి :** సమాజాన్ని రక్షించాల్సిన పోలీసులే కంచె చేను మేసిందన్న చందంగా వ్యవహరిస్తున్నారు. వివిధ సమస్యల పరిష్కారానికి పోలీసు స్టేషన్ కు వస్తున్న మహిళలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో వేల వేసి, సదరు మహిళలు తమ దారికి రాకపోతే బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి వారితో అక్రమ సంబంధాలు కొనసాగిస్తూ పచ్చని వారి సంసారాలను ఛిన్నాభిన్నం చేస్తూ వారి కుటుంబాలు వీధిన పడేలా వ్యవహరిస్తున్నారు కొంతమంది కీచక పోలీసు అధికారులు. అంతే కాదు తమ అక్రమ సంబంధాలకు అడ్డు వచ్చిన వారిని అడ్డు తొలగించుకోవడానికి సైతం ఎంతకైనా తెగిస్తున్నారు. ఇలాంటి వారి వల్ల సమాజంలో పోలీసు శాఖ గౌరవ ప్రతిష్టలు దిగజారుతున్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు. తాజాగా ఇలాంటి ఘటనే నల్గొండ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... నల్గొండలో ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్న కానిస్టేబుల్ ఖలీల్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. కానిస్టేబుల్ ఖలీల్ ప్రస్తుతం చందూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మహిళ భర్త పెంజర్ల రవి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు. సదరు మహిళతో కానిస్టేబుల్ ఖలీల్ చేసిన వాట్సాప్ చాటింగ్ తో పాటు మరికొన్ని ఆధారాలను మహిళ భర్త రవికుమార్ పోలీసులకు సమర్పించాడు. అంతే కాకుండా ఖలీల్, తన భార్య అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాననే నెపంతో తనను చంపాలని చూస్తున్నారంటూ మహిళ భర్త ఫిర్యాదు చేయడం ఇక్కడ గమనార్హం. గతంలోనూ ఖలీల్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు లోను ఖలీల్ పేరు ఉన్నట్లుగా సమాచారం. విచారణ చేస్తున్న స్పెషల్ టీమ్ పోలీసులు. కాగా ఖలీల్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఖలీల్ ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.





# డెంగీ పంజా!

## ప్రబలుతున్న విషజ్వరాలు

- ఆస్పత్రుల్లో పెరుగుతున్న రోగుల సంఖ్య
- దవాఖానాలకు క్యూ కడుతున్న బాధితులు
- వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- జడ్చర్లలో 3 డెంగ్యూ కేసులు నమోదు
- మండల వైద్యాధికారిని డాక్టర్ మను ప్రియ

**జడ్చర్ల, జూలై 23 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో బుధవారం 3 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, ఈ డెంగ్యూ కేసులు జవహర్ నగర్, సంజీవయ్య కాలనీ, కృష్ణారెడ్డి నగర్ లలో నమోదు అయ్యాయని జడ్చర్ల పట్టణ వైద్యాధికారిని డాక్టర్ మను ప్రియ తెలిపారు. డెంగ్యూ కేసులు నమోదు అయిన ఈ మూడు ప్రాంతాలలో ఫీవర్ సర్వే, యాంటీ లార్వల్ ఆపరేషన్ లో భాగంగా టెమిఫోస్ స్ప్రేయింగ్, యాంటీ మస్కిటో ఆపరేషన్ లో భాగంగా స్ప్రేయింగ్ చేయించారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ డెంగ్యూ నమోదైన కాలనీలో పర్యటించి ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ సలోమి, సానిటరీ ఇన్స్ పెక్టర్ నరేష్, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన**

వర్షాకాలంలో దోమలు విస్తరించి, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీనిపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం లాంటి చర్యలు చేపడుతున్నారు. అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ దోమల నివారణకు చర్యలు తీసుకోవడంలో విఫలమౌతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్షాకాలంలో చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల్లో కొత్తనీరు చేరి దోమలు వ్యాపించి మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా లాంటి వైరస్ వ్యాపించి వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోతున్నాయి. వాతావరణం లో వస్తున్న మార్పులతో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయితేనే చర్యలు:**

మున్సిపాలిటీ పరిధిలో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయిన ఇంటి సమీపంలోనే అధికారులు వ్యాధి నివారణ చర్యలు చేపడుతున్నారు. కానీ వర్షాకాల నేపథ్యంలో మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడం లేదు, ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్, వైద్య సిబ్బంది పట్టణంలో సీజనల్ వ్యాధుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలి.



**బోరవెల్లి సాయిరాం**
**బాదేపల్లి**

**పట్టణంలో ముందస్తు చర్యలు అవసరం:**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టి, వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి, ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణకు యాంటీ లార్వల్, యాంటీ మస్కిటో ఆపరేషన్ ను డెంగ్యూ నమోదైన కాలనీలలోనే కాకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో నిర్వహించి, వ్యాధుల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించాలి.



**గుండు చంద్రశేఖర్**
**కావేరమ్మపేట, జడ్చర్ల**

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. లక్ష్యం వైపు పయనించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి) :** విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని,లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు,మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలన్నారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు,ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్,ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలన్నారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్‌కు సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు, యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశామన్నారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ రజిత,డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఓ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

**తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నగేష్**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** జిల్లాలోని బోధన్ డివిజన్ లో గల వసతి గృహాలలో ప్రభుత్వం ద్వారా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నగేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీవీపీ అధ్వర్యంలో జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ను బుధవారం కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలె నాగేష్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని ఎస్సి, ఎస్టి, బిసి, హాస్టల్‌లలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నామని, ప్రతి హాస్టల్‌లో సిసి టివి కెమెరాలని ఏర్పాటు చేయవలనీ అలాగే సొంత భవనాలు లేవని, ఉన్న భవనాలలో కూడా సరైనటువంటి మౌలిక సాదుపా యాలు లేవని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కిటికిలకు దోమ తెరలను ఏర్పటు చేయలని, కొన్ని హాస్టల్ లలో ప్రహరీ గోడలు లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి హాస్టల్ లో త్రాగు నీటి సమస్య ఉన్నదని, విద్యార్థులకు ప్యూరిఫైర్ నీటిని అందజేయాలని అన్నారు, వెంటనే హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు లేని యెడల జిల్లా వ్యాప్థంగా అందోళనలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్టల్ లలో గల సమస్యలు రానున్న రోజుల్లో కలెక్టర్ కు విన్నవిస్తామని, సరైన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ని ముట్టడిస్తామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ కార్యదర్శి నిఖిల్, బోధన్ పట్టణ అధ్యక్షుడు శశిధర్, బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, మరియు విఘ్నేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయబడినది: ఏమనగా శ్రీ బి. రవికుమార్, తండ్రి శ్రీ బొడ్డేమొల్ల వెంకటప్ప, M/s. AU Small Finance Bank Ltd., వద్ద ఆస్తి సంబంధిత డాక్యుమెంట్ నెం: 3881/2025, 78.83 Sq.yards, మార్టిగేజ్ చేసి రుణం పొందడానికి ప్రక్రియను ప్రారంభించారు. ఆస్తి వివరాలు: నారాయణపేట మున్సిపాలిటీ, అంబేద్కర్ చౌరస్తా, హైదరాబాద్ రోడ్డు, అశోక్ నగర్, H.No: 1-6-42/10/1, అసెస్మెంట్ నెం: 1038001074, ఈ ఆస్తిపై ఎవరికైనా హక్కులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, 7 రోజుల లోపు రాతపూర్వకంగా తెలియజేయగలరు ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 7 రోజులలోపు సదరు బ్యాంకులో లేదా క్రింది చిరునామాలో నాకు తెలియజేయగలరు. అభ్యంతరాలు లేని పక్షంలో, నా క్లయింట్ మార్టిగేజ్ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలియజేయడమైనది.

**G.M. రవిప్రకాష్**
**అడ్వకేట్**
**రాధాకృష్ణ కాలనీ, గద్వాల్-509125**
**సెల్: 9966182979.**

# పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### సింగరేణి ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాల అమలు కోసం కృషి

### కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల ప్రతినిధి జూలై 23 (జనంసాక్షి) :** పేదల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అందుగులపేట సాయిమిత్ర గార్డెన్స్ లో ఇందిరా మహిళ శక్తి సంబరాలకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళ సంఘాలకు 17.21 కోట్ల రూపాయల ను వడ్డీ లేని రుణాల చెక్కును అందించారు. కళ్యాణ లక్ష్మి,షాది మూభరక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత కల్పించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని,సింగరేణి సంస్థలో పని చేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగులకు మినిమం వేజెస్ పెంచేలా సింగరేణి సిఎండి మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని తెలిపారు .వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతు భరోసా,మహిళలకు ఫ్రీ బస్,గ్యాస్ సబ్సిడీ,కొత్త రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తుందని తెలిపారు .చెన్నూరు నియోజకవర్గం లో 3882 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశామని తెలిపారు.3880 మంది పేర్లను రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేశామని, తెలంగాణలో రైతులకు భరోసా కల్పిస్తూ సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ,దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయలేని సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు.9 వేల కోట్లతో సన్న బియ్యం పథకాన్ని అమలు చేశామని,చెన్నూరు నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు .ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు తొందరగా చేపట్టాలని, మహిళ సమైక్య సంఘాల తోడ్పాటు అందించేందుకే మహిళా శక్తి పథకం కింద మందమర్రి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ,మహిళ శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళ సంఘాలకు క్యాంటీన్లు,ఎలక్రిక్ బస్సులు,పెట్రోల్ బంక్ లు మంజూరు చేస్తున్నామని తెలిపారు .2000కోట్ల రూపాయల ఖర్చుతో మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ,24 వేల కోట్ల రూపాయలను ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుంద పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య,జిల్లా అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు పాల్గొన్నారు.

# పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

- అన్ని పార్టీల్లోనూ విభేదాలున్నాయి
- ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య



**న్యూఢిల్లీ, జూలై 23 (జనంసాక్షి) :** పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ-ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చొని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయిరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని ఎంపీ అరవింద్ కోరారు. ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

## డీలర్ల ఖాళీల భర్తీకి డిమాండ్

**కామారెడ్డి, జూలై23 (జనంసాక్షి) :** పలుచోట్ల రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరాతో రేషన్ షాపులకు ప్రజలు వస్తున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్ కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్దిదారులు లేకపోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా..లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొస్తుండగా..వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు.

# సామాజిక ఉద్యమాలను అణచివేసే విధానాలను ప్రతిఘటించాలి

### కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సామాజిక ఉద్యమాలను అణచివేస్తుందని, 11 ఏళ్ల పరిపాలనలో ఏనాడు పార్లమెంటులో దళితుల గురించి చర్చ చేయలేదని, అలాంటి బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అందరిని సంఘటితపరిచి ఉద్యమాలు ఉధృతం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్టార్ బాంకెట్ హాల్ లో జరుగుతున్న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు రెండో రోజు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.దేశంలో దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.సంపద సృష్టిస్తున్న కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుంటే వాటిని అణిచివేయాలని చూస్తున్నారని అన్నారు.దేశంలోని కార్మికులు పరిషత్తులు సంపాదన సృష్టిస్తే ఆ సంపదను కార్పోరేట్, పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా దళితుల సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.నేడు దళితులను సామాజికంగా అణిచివేసే కుట్రలు జరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయని తెలిపారు.దళితులు భూమి లేకుండా జీవిస్తున్నారని, వారికి ఉపాధి లేదని ఉద్యోగాలు లేవని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లేకపోవడం మూలంగా దళితులు ఉద్యోగాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వైద్యం పేద ప్రజలకు అందడం లేదని, దళితులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. వైద్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వరంగంలో ఉద్యోగాలను కల్పించడం లేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు డిమాండ్ చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని విమర్శించారు.నేడు భూమి అంతా అగ్రవర్ణాలు భూస్వాముల చేతిలో ఉందని, పేదలకు ఇప్పటికి 50 శాతం మంది భూమి లేదని, అటువంటి వారికి భూమి ఇవ్వాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. మతోన్మాద కుట్రలకు వ్యతిరేకంగా కేవీపిఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదన్నారు. రాబోయే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దళితులకు జరుగుతున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఉద్యమం చేయాలని అన్నారు.వాగ్దానాలు అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ తరగతుల్లో ఉదయం భారత సమాజ పరిణామ క్రమ సబ్జెక్టుపై ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర నాయకులు బండారు రమేష్ బోధించారు.సాయంత్రం ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మతం మతోన్మాదం ప్రతిఘటన పద్ధతులపై బోధించారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాలడుగు నాగార్జున, నందిపాటి మనోహర్, సురేష్ కుమార్ , ప్రకాష్ కారత్, బోట్ల శేఖర్, మంద సంపత్, ఏపీపీఎస్ జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు, జిల్లా ఆఫీస్ బేరర్స్ టేకుల సుధాకర్, దేవరకొండ యాదగిరి, దుర్గారావు, పిండిగ నాగమణి, ఇరుగు రమణ,వెంకటరమణ, నందిపాటి సైదులు, ప్రజా సంఘాల నాయకులు పోలిశెట్టి యాదగిరిరావు, వేల్పుల వెంకన్న, నరసింహారావు, వీరబోయిన రవి,వల్లపుదాసు సాయికుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎస్ సంజయ్‌కు బెయిల్ కేసు

### 49 పేజీల హైకోర్టు తీర్పుపై సుప్రీం ఆశ్చర్యం

**న్యూఢిల్లీ, జూలై23 (జనంసాక్షి) :** ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారి సంజయ్ ముందస్తు బెయిల్‌కు 49 పేజీలతో రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ సమయంలోనే ఉన్నత న్యాయస్థానం మొత్తం కేసు విచారణ, 'మినీ ట్రయల్' జరిపినట్లు ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అగ్నిమాపకదళం డీజీగా సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ దాఖలైన కేసులో ఏపీ హైకోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. అవినీతి జరిగినట్లు- స్పష్టంగా కనిపిస్తున్నా వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందని ఏపీ ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పు ఇవ్వడాన్ని చూసి ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. కేసుకు సంబంధించిన ఒప్పంద పత్రం, ఇన్వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

### వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

### కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్, జూలై 23 (జనంసాక్షి) :** రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తం అయ్యారు. నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ- ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశర చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ- కంపెనీలను కోరారు పోలీసులు. మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పో-టె-త్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో ఉదయం నుంచి ముసురు వానతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లిలో ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద రోడ్డు కొట్టుకుపోయి మ్యాన్‌హోల్ బయటకు తేలింది. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వై జంక్షన్ నుంచి కూకట్‌పల్లిలోని భాజపా కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఓ అంబులెన్సు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. భరత్‌నగర్ వంతెన పైనా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## 27న 'శాంతి చర్చలు-ప్రజాస్వామిక అన్వేషణ' పుస్తకావిష్కరణ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈ నెల 27న 'శాంతి చర్చలు-ప్రజాస్వామిక అన్వేషణ' పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నట్టు పాలమూరు అధ్యయన వేదిక ఒక ప్రకటనలో పేర్కొంది. 27న హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నట్టు పేర్కొంది. పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ జి.హరగోపాల్ రచించిన ప్రసంగ వ్యాసాలు, ఇంటర్వ్యూల మిలితంగా ప్రచురిస్తున్న ఈ పుస్తకాన్ని రాజేంద్రబాబు అర్విణి, ప్రొఫెసర్ జి.విజయ్ అధ్యక్షతన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించనున్నట్టు తెలిపింది. ఈ క్యాక్రమంలో వక్తలుగా జస్టిస్ కె.చంద్రకుమార్, ప్రొఫెసర్ డీఎన్, ప్రొఫెసర్ రమా మెల్కొటే, ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం ప్రసంగించనున్నారు. ఆవిష్కరణలో ప్రొఫెసర్ జి.హరగోపాల్ తన స్పందనను తెలియజేస్తారని, ఎం.రాఘవాచారి. పీబీ స్వామి సమన్వయం చేస్తారని తెలిపింది.

# ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

### బీఏసీ సమావేశంలో నిర్ణయం

ఎంపీలు మాట్లాడనున్నట్టు- ఆంగ్లమీడియా కథనాలు వెల్లడిరచాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ- (బీఏసీ ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది.దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు-బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జుల్కె 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జుల్కె 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు- తెలుస్తోంది.

### పార్లమెంట్‌లో ఆగని రగడ

ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్‌ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్‌ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడిరది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370